

అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 11మార్చి 2023

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ- రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గిజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం 213 వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి చిన్నగౌరయపల్లి ఉపాసర్పంచ్ గంజిపాండు బింగిలక్మిపాతి, కళ్లెంబిక్షపతి ,ఎర్రమల్లేషం, వకిటిమల్లయ్య రచ్చనర్సింహులు కుందనపల్లిరాజు , తమ్మలివెంకటేశం, అడెపుబాస్కర్, చల్లురి చిన్నపోచయ్య కలకుంట కొమురయ్య, కటకంశివ, బండరిరాజు బందెలయదగిరి ,కటకంనగేష్ ఎదునూరిప్రభాకర్ గుర్రంసిద్ధిరములు , ఆడెపుశ్రీశేల మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండి రాణించాలని గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ అన్నారు.. శుక్రవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్,, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ ,,కారోబార్ గ్యాధ పాక రమేష్ ,ఏక్షన్ ఎయిడు వాలంటర్ శోభారాణి, ప్రేమలత ,ఏఎన్ఎంలు జయమ్మ, విజయ, అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ఇసుకను అక్రమంగా తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము సొమాన్యుని నడ్డి విరుస్తూ నెలకు లక్షల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. కొంతమంది ప్రజాప్రతినిధుల అండదండలతో సంబంధిత అధికారులు కనుసైగలోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇసుక రవాణాపై ప్రభుత్వం చేపట్టిన ఆన్‌లైన్ విధానానికి తూట్లు పొడుస్తున్నారు.

జోరుగా ఇసుక అక్రమ రవాణా

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలంలో కొలనుపాక ,గుండ్ల గూడెం, గొలనుకొండ పలు గ్రామాల్లో ఇసుక దందా జోరుగా సాగుతోంది. ఇసుక మాఫియా ఇసుక రిచ్‌లో కాకుండా రైతుల వ్యవసాయ భూముల్లో కూడా ఇసుకను కొల్లగొడుతున్నారు. ఇదేంటని అడిగిన రైతులను అనేక రకాలుగా బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గ్రామాల నుండి ఎవరైనా 100కు డయల్ చేస్తే అధికారులు కూడా స్పందించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా వారానికి కొన్ని గ్రామాల్లో రెండుసార్లు ఇసుక పర్మిషన్ ఇస్తున్నామని అధికారులు చెబుతున్నారు కానీ గొలనుకొండ, గుండ్ల గూడెం, కొలనుపాక గ్రామాలలో రోజు 20 నుండి 25 ట్రాక్టర్లు, మరో గ్రామంలో 30 నుండి 60 ట్రాక్టర్లు ఇసుకను నిత్యం తరలిస్తున్నాయి. ఒక్కొక్క ట్రాక్టర్ ప్రతిరోజు 10 నుంచి 12 ట్రిప్పుల ఇసుకను తరలిస్తోంది. కొలనుపాక గ్రామంలో ఓ ప్రయివేటు వెంచర్లో సుమారు 20 ట్రాక్టర్ల ఇసుక పోసి డంపింగ్ చేశారు. గొలనుకొండ గ్రామాలో వ్యవసాయ బావి దగ్గర ఉదయం మధ్యాహ్నం వేళలో డంపింగ్ చేసుకొని చుట్టుపక్కల గ్రామాలకు రాత్రి సమయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తూ సంపాదిస్తున్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఏ ఒక్క ట్రాక్టర్ ట్రాలీ మీద నెంబర్ ప్లేట్ లేకపోవడం, రవాణా శాఖ జారీ చేసిన రిజిస్ట్రేషన్ నెంబర్ కూడా ఉండకపోవడం గమనార్హం. అధికారులు ఒకవేళ ఈ రహదారి వెంబడి వస్తే ఒకరికొకరు ఫోన్ చేసుకుంటూ ,వాట్సాప్ గ్రూప్ లలో సమాచారాన్ని చేరవేస్తున్నారు. పది రోజుల కిందట కొలనుపాకలో ఒక ట్రాక్టర్‌కు నాలుగు ట్రిప్పులకు పర్మిషన్ ఇస్తే పది ట్రిప్పులు కొట్టిన సంఘటన వెలుగులోకి వచ్చింది. అదేవిధంగా రైతుల భూములకు ఆనుకొని ఉండే ఇసుకదిప్పల నుండి అక్రమంగా తరలిస్తున్న తరుణంలో రైతులు రాస్తారోకో చేపట్టారు. రైతుల సమస్య పరిష్కారం జరుగుతలేదని జర్నలిస్టులు



తహసీల్దార్ రామకృష్ణని వివరణ అడగగా వారానికి రెండుసార్లు పర్మిషన్ ఇస్తున్నామని చెప్పారు. రైతులు నిరసన వ్యక్తం చేయడంతో నెలరోజుల పాటు కొలనుపాక గ్రామానికి పరిమిషన్ ఇవ్వడంలేదని పేర్కొన్నారు. సమాచారం చెప్పి రెండు రోజులు కాక ముందే నిత్యం ట్రాక్టర్లు అడ్డగోలుగా ఇసుకను డంపింగ్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పర్మిషన్ ఇవ్వాలంటే రూ.5000 అధికారులు తీసుకుంటున్నారని గుసగుసలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

మాసాపేట సుభాష్ కొలనుపాక రైతు



వారానికి రెండు రోజులు 30 నుండి 40 ట్రాక్టర్లు ఇసుక తరలిస్తున్నారు. ఇసుక అత్యధికంగా తీసుకెళ్లడంతో భూగర్భ జలాలు దెబ్బతిని బోర్లు ఎత్తివేస్తున్నాయి. గ్రామంలో ఇల్లు కట్టుకుంటే పర్మిషన్ తీసుకొచ్చి రెండు లేదా మూడు ట్రిప్పులు ఇసుక తీసుకెళ్లాలి కానీ ఇక్కడ అడ్డగోలుగా ఇసుక రవాణా జరుగుతుంది.

బయటికి గ్రామాలకు ఇసుక వెళుతుంది

కుమ్మరిండ్ల బాల నర్సయ్య కొలనుపాక రైతు



గ్రామాల్లో ఇండ్ల నిర్మాణానికి మాత్రమే ఇసుక తీసుకెళ్లాలి కానీ అధికారుల అండదండలతో అక్రమ ఇసుక బయట గ్రామాలకు ఎక్కువ మొత్తంలో వెళుతుంది. ఊర్లో ఇసుక పోసుకుంటే డబ్బులు తక్కువగా వస్తాయి బయట ఇసుక తీసుకెళ్లినట్లయితే అధికంగా డబ్బులు వస్తాయని బయటికి తీసుకెళ్తున్నారు.

పర్మిషన్ లేకుంటే సీజ్ చేస్తాం

తహసీల్దార్ రామకృష్ణ



గ్రామాలకు వారానికి రెండు రోజులు మాత్రమే పరిమిషన్ ఇస్తున్నాను. అవి కూడా ఇండ్ల నిర్మాణానికి మాత్రం ఇసుక బయటకు వెళుతుందంటే వారిపై చర్యలు తీసుకుంటాం. ఇంతవరకు బయటకు ఇసుక వెళుతుందని నా దృష్టికి రాలేదు. వారానికి రెండుసార్లు మాత్రమే 20 ట్రాక్టర్లకు పర్మిషన్ ఇస్తున్నా.

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరి



ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే తమ పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీలో ఈనెల 15 తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లలో భాగంగా చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్టుమెంట్ ఆఫీసర్స్, స్క్వాడ్స్‌కు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక తరగతి విద్యార్థుల పట్ల శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఈనెల 15 నుండి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్టు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 31 పరీక్షా కేంద్రాల ద్వారా 13,309 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఇందుకోసం 11 ప్రశ్న పత్రాల స్టోరేజీ పాయింట్స్ వుంటాయని, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, ఒకటి జిల్లా ఎగ్జిమినేషన్ కమిటీ టీమ్, రెండు కస్టోడియన్ టీములు, రెండు సిట్టింగ్ స్క్వాడ్స్ పరీక్ష నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తాయని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మంచినీటి, టాయ్లెట్స్, ఫాన్స్ వసతి కల్పించాలని ఆదేశించారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా చూడాలని, సెల్ఫ్ సెంటర్స్ పై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్ తమ వెంట తెస్తే అనుమతించకుండా వాటిని ఒక ప్రత్యేక గదిలో భద్రపరచాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు వ్రాసే విద్యార్థినీ విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలకు ఉదయం 8.30 గంటలకే చేరుకోవాలని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. అవగాహనా కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



మతోన్మాద బీజేపీ విధానాలను ఎండగట్టేందుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 29 వరకు జరిగే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన మునుగోడు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులు తమ హక్కుల సాధన కోసం కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు, కంపెనీలకు ప్రజల ధనాన్ని దోచిపెట్టే విధంగా మోడీ వారికి చట్టాలను రూపొందించడం సిగ్గుచేటని విమర్శించారు. 44 చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్‌లను విద్యుత్ సవరణ బిల్లు పెట్టడం వల్ల సబ్సిడీలను ఎత్తివేసి కార్పొరేట్ శక్తులకు అమ్మ చూస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ పని దినాలను 100 నుంచి 200 రోజులకు పెంచి రోజుకు కనీస వేతనం 600 రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే అన్ని ఉత్పత్తులకు కనీసం మద్దతు నిర్ణయించి కొనుగోలను గ్యారెంటీ చేయాలని, పార్లమెంట్‌లో చట్టం చేయాలన్నారు. జన చైతన్య యాత్ర జయప్రదం చేసేందుకు మండలాలలో మండల సదస్సులు, జీపు ప్రచార జాతాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, కర్నాటి మల్లేశం, మండల కార్యదర్శిలు మిర్యాల భరత్, ఏర్పుల యాదయ్య జేరిపోతుల ధనంజయ, సాగర్ల మల్లేష్, వ్యాసరాని శ్రీను, ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, సిహెచ్.వీరమల్లు, నారగోని నరసింహ, సింగపంగా గౌరయ్య, యాట యాదయ్య వేముల లింగస్వామి తదితరులున్నారు.

దరఖాస్తు గడువు పెంచాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



భువనగిరి పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు గడువు పొడగించాలని వై ఎస్ ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు అతహర్ శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాహేద్, నేహాల్, వసీమ్ పాల్గొన్నారు.



సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచికి ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నేడు దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు మంచికి తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగించుకోవాలని సీఐ రామలింగారెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో జరిగిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులు తల్లిదండ్రుల కళాశాలలో విద్యను బోధించిన అధ్యాపకుల నమ్మకాన్ని నిలబెట్టాలని కష్టపడి చదివి మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించాలన్నారు.ఇంటర్ విద్య విద్యార్థి దశలో కీలకమైందన్నారు.ఇంటర్ తదుపరి మెడిసిన్ ఇంజనీరింగ్ డిగ్రీ వంటి కోర్సులలో చేరితదుపరి విద్యాభ్యాసం కొనసాగిస్తారన్నారు.కళాశాల కరస్పాండెంట్ పస్య శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివినట్టయితే భవిష్యత్‌లో అద్భుతాలు సృష్టించవచ్చన్నారు.తద్వారా వారి బావిజీవితం ఆనందమయంగా ఉంటుందన్నారు.అనంతరం కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్ల బాలసైదులు,మట్టపల్లిరవీందర్, పిల్లలమర్రి శ్రీనివాస్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

- శాంతి భద్రతల పరిరక్షణకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి
- రాచకొండ కమిషనర్ డీఎస్.చౌహాన్



నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా పండుగలు జరుపుకోవాలని రాచకొండ కమిషనర్ డీఎస్. చౌహాన్ అన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు, శ్రీ రామ నవమి, హనుమాన్ జయంతి , రంజాన్ మాసం పర్వదినం ప్రారంభం సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శుక్రవారం నేరేడ్ మెట్‌లోని కమిషనర్ కార్యాలయంలో రాచకొండ డీసీపీలు, ఏసిపిలు, ఇతర అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎన్నో మతపరమైన సున్నిత ప్రదేశాలు ఉన్నాయని వివిధ పండుగల రోజున, మతపరమైన ఊరేగింపుల సమయంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనే కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలనిన్నారు. అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పాత నేరస్తుల మీద నిఘా వేసి ఉంచాలని, వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలనిఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ సత్యనారాయణ, ట్రాఫిక్ డీసీపీ అభిషేక్ మహంతి, డిసిపి మల్కాజ్ గిరి ధరావత్ జానకి, డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర , రోడ్ సేఫ్టీ డీసీపీ శ్రీ బాల, డీసీపీ మురళీధర్, డీసీపీ గిరిధర్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, డీసీపీ ఎల్బి నగర్ సాయి శ్రీ, అదనపు డీసీపీ అడ్మిన్ ఇందిరా దేవి, అదనపు డీసీపీ షమీర్, ఏసిపి జావేద్ , ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

52వ జాతీయ భద్రత వారోత్సవాలు ముగింపు సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



స్థానిక మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో శుక్రవారం ఘనంగా 52వ జాతీయభద్రతావారోత్సవాల ముగింపు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి మాట్లాడారు.మైహోమ్ పరిశ్రమల్లో చేపడుతున్న భద్రత నియమాలు, భద్రతకు సంస్థ ఇస్తున్న ప్రాధాన్యతకు ఎటువంటి ప్రమాదాలు లేకుండా పనిచేసిన కార్మికులకు, ఉద్యోగులకు, యాజమాన్యానికి ఆమె అభినందనలు తెలిపారు.జాతీయ భద్రతా కౌన్సిల్, సౌజన్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఫ్యాక్టరీ,కర్మాగారాల శాఖ సంయుక్తంగా ప్రతిఏడాది మార్చి 4న జాతీయ భద్రత జరుపుకుంటామన్నారు.కర్మాగారంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు యాజమాన్యం అందించిన సేఫ్టీ పీపీఈని ధరించి పరిశ్రమల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పనిచేయాలన్నారు. అలాగే ఈఏడాది జాతీయ భద్రతా మండలి ఇచ్చిన తీమ్ మన లక్ష్యం హాని రహితం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.ఈ సందర్భంగా సంస్థ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులు,ఉద్యోగుల భద్రత కోసం సంస్థ నిరంతరం పనిచేస్తుందన్నారు.భద్రత కోసం సంస్థ ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి ఖర్చు చేస్తుందని తెలిపారు.ఈసందర్భంగా మైన్స్, మెకానికల్, సీపీపీ ప్యాకింగ్ ప్లాంట్ ఉద్యోగులు చేసిన భద్రత స్కిట్స్ అందర్ని ఆకట్టుకున్నాయి.వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన ఉద్యోగులు, కార్మికులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ డీజీమ్ సూర్యానారాయణ, అన్ని విభాగాల అధిపతులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



స్కూటీని ఢీ కొట్టిన బొలెరో వాహనం


- ఇద్దరు మృతి

నవతెలంగాణ-పెద్దవూర

ఎదురుగా వస్తున్న స్కూటీని బోలేరో వాహనం ఢీ కొట్టిన సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పెద్దవూర మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండలం నరసింహ్మల గూడెం గ్రామానికి చెందన ఇంద్రగంటి సుమంత్ (18), బాణావత్ వరుణ్ (బన్నీ) (17) ఇద్దరు హైదరాబాద్‌లో చదువుకుంటున్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి వారి సొంత ఊరు నర్సింహమ్ముల గూడెంకు స్కూటీ పై వస్తుండగా పెద్దవూర మండల కేంద్రంలోని నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై విశ్వనాథ స్పిన్నింగ్ మిల్లు సమీపంలోకి రాగానే హాలియ వైపు నుంచి మల్లెపల్లికి వేగంగా వెళుతున్న ఏపి 39 యు ఎఫ్ 2745 నంబర్ గల బోలేరోవాహనం ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీ కొట్టింది. సంఘటనలో స్కూటీ మీద ఉన్న బాణావత్ వరుణ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. మెదడు చెల్లాచెదురుగా పడి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్కూటీపై ఉన్న మరొక వ్యక్తి ఇంద్రగంటి సుమంత్‌కు తలకు గాయాలయ్యాయి. ముక్కునుండి రక్త స్రావం కావడంతో 108 సహాయంతో నాగార్జున సాగర్ కమలానేహూరు ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ సుమంత్ మృతి చెందాడు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం సాగర్ ఏరియా ఆస్పత్రికి తరలించామని తెలిపారు. మృతులు ఈ విషయమై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాంమూర్తి తెలిపారు.

పాలడుగు గ్రామానికి బస్సు పునరుద్ధరణ

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి నడిచే ఆర్టీసీ బస్సును తిరిగి ఆర్టీసీ అధికారులు పునరుద్ధరించారు. గ్రామానికి గత కొన్నేండ్లుగా నడిచిన బస్సును రెండేళ్ల క్రితం రద్దు చేయడంతోపాలడుగుతో పాటు సుమారు నాలుగైదు గ్రామాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బస్సు రద్దు చేయడంతో ప్రయాణికులు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఆ గ్రామ సర్పంచ్ మరిపెల్లి యాదయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంతు, ఎస్సీ స్టూడెంట్ హాస్టల్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపెల్లి రాజ్ కుమార్ ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి బస్సును పునరుద్ధరించాలని కోరారు. యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ ప్రజల వద్దకు ఆర్టీసీకార్యక్రమాన్ని పాలడుగు గ్రామంలో నిర్వహించి గ్రామానికి బస్సు సర్వీస్ ను ప్రారంభించారు. బస్సును పునరుద్ధరించడం పట్ల సర్పంచ్ యాదయ్య, ఉపసర్పంచ్ భగవంతు, కొంపెల్లి రాజ్ కుమార్ ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
శనివారం 11 మార్చి 2023



షాదీఖానాకు నిధులు మంజూరు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిలో షాదిఖానకు పెండింగ్‌లో ఉన్న పనులకు 10 లక్షల రూపాయలను నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మంజూరు చేశారు. మంజూరైనా లెటర్‌ను మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి శుక్రవారం షాదీకనాలో బాధ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మేండే సైదులు, ఆర్యవైశ్య సంఘము జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, మైనార్టీ నాయకులు ఎండీ.షుకుర్, నాయకులు పందిరి రమేష్, జిట్టబొందయ్య ,వరకాంతం నరేందర్ రెడ్డి ,దాసరి నర్సింహా, కన్నెబోయిన శ్రీశైలం ,కోనేటి ఎల్లయ్య ,ఎండి ముబిన్, పోలపల్లి సత్యనారాయణ, చిత్రగట్టి ప్రవీణ్ గోలి భాస్కర్, బూర్గు కృష్ణయ్య జయారపు శివ, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించుకోవాలి

●కమిషనర్ కేవీ.రమణాచారి

నవతెలంగాణ-నల్లగొండ

ఇంటి పరిసరాలలోని మొక్కలకు పాదులు తీసి, నీటిని పోసి సంరక్షించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని మహిళా ప్రాంగణం రోడ్డులోని మున్సిపల్ నర్సరీలో మొక్కలను నాటి మాట్లాడారు. ప్రజలు ప్రతి శుక్రవారం తమ ఇంటి పరిసరాలలోని మొక్కలకు పాదులు తీసి, నీటిని పోసి సంరక్షించుకోవాలని తెలిపారు. కుండీలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకొని ఫ్రైడే డ్రైడేగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బీ.రాములు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీ.అశోక్‌కుమార్, బీ.వెంకన్న, ఏసీపీ నాగిరెడ్డి, హరిత హారం సిబ్బంది పాల్గొన్నారు.

16 నుండి శ్రీవల్లి టౌన్‌షిప్ ఓపెన్ ప్లాట్ల 4వ విడత వేలం

●జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడ గ్రామంలో ఎంజీ యూనివర్సిటీ ఎదురుగా ఉన్న రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్‌లో మూడు విడతల వేలం తర్వాత మిగిలిన ఓపెన్ ప్లాట్లు, పాక్షిక నిర్మాణ గృహాలకు నాల్గవ విడత ప్రత్యక్ష వేలం ఈ నెల 16, 17, 18 తేదీ లలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ నెల 16 నుండి 18 వరకు నిర్వహించనున్న ప్రత్యక్ష వేలం సందర్భంగా అవగాహన నిమిత్తం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన ప్రి బిడ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్షిప్ లో రహదారులు, విద్యుత్, డ్రైనేజీ ఇతర సౌకర్యాలు కల్పనకు పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రయివేట్ ప్లాట్లు, లే-ఔట్లలో తీసుకున్నట్లయితే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని, రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్ లే అవుట్ పూర్తిగా ప్రభుత్వమే చేస్తున్నందున ఎలాంటి అనుమానాలు, సందేహాలు అవసరం లేదని, ఈ ప్లాట్ లపై ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే ప్రభుత్వమే వాటి బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. 16,17,18 తేదీలలో వేలం సందర్భంగా బ్యాంక్‌లు రుణ మంజూరుకు ప్రత్యేక కౌంటర్‌లు కూడా ఏర్పాటు చేయాలని లీడ్ మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. అన్ని వివరాలతో పాటు, సైటుకు సంబంధించిన వివరాలకు వెబ్సైట్ nalgonda.telangana.gov.in లేదా కార్యాలయం ఫోన్ నంబర్ 9154339209 కు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్(రెవెన్యూ)భాస్కర్‌రావు, గృహ నిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాటికలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

●మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

●ప్రారంభమైన జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటిక పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



నాటికలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మిర్యాలగూడ సాంస్కృతి కళా కేంద్రం సంయుక్త నిర్వహణలో ఏర్పాటుచేసిన జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటక పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కేవీ.రమణ చారితో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ పద్య, సాంఘిక నాటికలు సందేశం ఇచ్చే విధంగా ఉండాలన్నారు. సమాజంలో జరుగుతున్న రుగ్మతలను, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కండ్లకు కట్టినట్టుగా ప్రదర్శించి ప్రజలను చైతన్యవంతులు చేయాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే కళాకారులను ప్రభుత్వాలు ప్రోత్సహించి వారిని ఆదుకోవాలని చెప్పారు. కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.



అనంతరం గుంటూరు జిల్లాలోని రేపల్లెకు చెందిన గురుమిత్ర కళా సమితి నిర్వహించిన కొండ సాంఘిక నాటకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, కళా కేంద్రం అధ్యక్ష కార్యదర్శులు బోయినపల్లి భుజంగరావు, పులి కృష్ణమూర్తి, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్, నిర్వహణ కార్యదర్శి పీ. రామవతారం, కోశాధికారి పీ.లక్ష్మీనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి టీఎంఎస్ఆర్‌యూ కౌన్సిల్ సమావేశాలు

●విలేకరుల సమావేశంలో

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు బట్టు

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటివ్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఈనెల 11, 12 తేదీలలో పట్టణంలోని మనోరమ హోటల్‌లో నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు బట్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. శనివారం మొదటి రోజు జెండా ఆవిష్కరణ, అమరవీరుల నివాళులతో కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు సీఐటీయూ కార్యాలయం నుండి గడియారం వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు 15 జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు జీ.విద్యాసాగర్, ఏ.నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, జిల్లా అధ్యక్షులు నిరంజన్, కార్యదర్శి ఆర్.రవికుమార్, కే.సుధాకర్, రాజు, శ్రీధర్, సదానంద చారి, రమేష్ పాల్గొన్నారు.



చారెడు జీతం.. బారెడు కష్టం..

●సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు

నవతెలంగాణ-హాలియా

మధ్యాహ్న భోజన కార్మికులకు చారెడు జీతం ఇచ్చి బారెడు కష్టం చేయించుకుంటున్నారని, తక్షణమే వీరికి రూ.26 వేల కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియాలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం కంప్యూటర్ ఆపరేటర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టి చాకీరు చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి పిల్లవానికి 15 రూపాయలు చొప్పున గుడ్డుకు అదనపు బడ్జెట్ కేటాయించాలని, వంటకు అవసరమయ్యే గ్యాస్‌ను ఉచితంగా అందించాలని, ఐడీ కార్డు, రెండు జతల కాటన్ దుస్తులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మమ్మ, వెంకటమ్మ, శోభ, మట్టమ్మ, పిచ్చమ్మ, గౌసియా, కమలమ్మ, సైదమ్మ తదితరులున్నారు.

కేంద్ర విధానాలను తిప్పికొట్టాలి

●సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్

నవతెలంగాణ-దామరచర్ల



కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, వ్యతిరేక విధానాలను అందరూ ఐక్యమై తిప్పికొట్టాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. దామరచర్లలో శుక్రవారం జరిగిన రైతు, వ్యవసాయ కార్మిక, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధి విధానాలు సక్రమంగా లేవన్నారు. అయా సంఘాలపై రకరకాల చట్టాలను తీసుకోస్తునారని చెప్పారు. బ్యాంకుల విలీనాలు, ఎల్ఐసీ ప్రయివేటీకరణ, రైతులపై నల్ల చట్టాలు, కార్మికులకు పని దినాల పెంపు తదితర విధి విధానాల అమలుకు ప్రయత్నాలు చేస్తున్నారని, వీటిని తిప్పి కొట్టడానికి కార్మికులు, కర్షకులు, మేధావులు దేశవ్యాప్తంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై 10 లక్షల మందితో పెద్ద ఎత్తున ఢిల్లీలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఒంటరి విధానాన్ని మనమందరం వ్యతిరేకించాలని మోడీ మోసాలను తిప్పి కొట్టడానికి చలో ఢిల్లీ కార్యక్రమానికి అందరూ తరలి వచ్చి జయ ప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సైదులు, మండల కార్యదర్శి ఎర్రా నాయక్, ప్రజాసంఘాల గైడర్ పాపా నాయక్, సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద, గిరిజన సంఘం జిల్లానాయకులు వినోద్, శ్రీను, రైతు సంఘం నాయకులు సైదానాయక్, అంజయ్య, ప్రసాద్, గోపి విజయ్, లక్ష్మయ్య అచ్చు రాజు తదితరులు పాల్గొన్నారు.

పేద రెడ్డి కులస్తులను ఆదుకుంటాం

●రెడ్డి సంక్షేమ సంఘ భవనం శంకుస్థాపన

●శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ ఉత్తంకుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్ దగ్గర 1వ వార్డ్, యద్రమాద రాజిరెడ్డి వ్యవసాయ భూమి పక్కన శ్రీ రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి, విజ్ఞాన వికాస కేంద్రం రెడ్డి సంక్షేమ సంఘ భవనానికి తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ ఎస్.ఉత్తంకుమార్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ భార్గవ్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు అనుముల మధుసూదన్ రెడ్డిలు, రెడ్డి సోదరులు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంలో ఉన్న రెడ్డి కులస్తులతో పాటు అన్ని కులాల సంక్షేమం కోసం పాటుపడుతామన్నారు. భవనం నిర్మాణానికి గుత్తా 50లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించగా ఉత్తమ్ గది నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తానని ప్రకటించారు. రూ. 5కోట్ల వ్యయంతో నిర్మించనున్న భవనం కోసం పలువురు రెడ్డి కులస్తులు విస్తృత ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అభ్యాస్ విద్యాసంస్థల చైర్మెన్, కౌన్సిలర్ వంగాల నిరంజన్‌రెడ్డి, 1వ వార్డు కౌన్సిలర్ షాగ జయలక్ష్మి జలంధర్ రెడ్డి, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రేపాల పురుషోత్తంరెడ్డి, వెంకట్‌రెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్‌రెడ్డి, సర్పంచులు అంజిరెడ్డి, మర్రిరెడ్డి, సోము సోమిరెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి రుణాల్‌రెడ్డి, యాప నరేందర్‌రెడ్డి, నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించుకోవాలి

●టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రశ్నించే గొంతుక టీచర్స్ ఎమ్మెల్సీగా పాపన్న మాణిక్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏం.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో, మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఖాళీగా ఉన్న పర్యవేక్షణ అధికారి పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. విద్యారంగానికి, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీగా మాణిక్ రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు జీ.సంపత్, ప్రధాన కార్యదర్శి ఈ. హనుమంతు, డీ. నరసింహ, కే.యాదగిరి, జిల్లా కార్యదర్శి బీ.గోవర్ధన్, జే.సత్యనారాయణ, సీనియర్ నాయకులు బీ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి చేయూతనివ్వాలి

●నాబార్డు గ్రామీణ మేళను ప్రారంభించిన

అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా

నవతెలంగాణ-మిర్యాలగూడ

చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత కళాకారులకు చేయూతనివ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్త కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని సమ్మిడి వీరారెడ్డి ఫంక్షన్ హాల్‌లో కళాభారతి చేనేత హస్తకళ కారుల సంక్షేమ సంఘం నిర్వహణలో ఏర్పాటు చేసిన నాబార్డ్ గ్రామీణ మేళను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ప్రదర్శనలో ఉంచిన ఎగ్జిబిషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత కళాకారులు తయారు చేసిన వస్తువులు మార్కెట్‌లో అత్యధిక ధరలో అమ్ముతున్నారని, వాటిని అరికట్టేందుకు చేనేత కళాకారులే నేరుగా వస్తువులను అమ్ముతున్నారని చెప్పారు. చేనేత వస్త్రాలను ధరిస్తే ఆరోగ్యానికి ఎంతో మంచిదని చెప్పారు. చేనేత కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ఉత్పత్తులను పెంచేందుకు రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. చేనేత వస్తువులను ఉపయోగించి చేనేత కార్మికులకు చేయూతని ఇవ్వాలని సూచించారు. చేనేత కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రజలు స్వచ్ఛందంగా చేనేత వస్తువులను కొనుగోలు చేసి ఆదరించాలని కోరారు.మూడు రోజులపాటు ఈ మేళ ఉంటుందని తర్వాత మరో వారం రోజులు కళాకారులు వేళ ను కొనసాగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డీడీఎం సత్యనారాయణ, వినయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్, లీడ్ బ్యాంకు మేనేజర్ తూడి శ్రామిక్, డీఆర్డీఏ డీపీఎం రామలింగం, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, కళాభారతి హస్తకళ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, నిర్వహకులు జిల్లా సత్యనారాయణ, కార్యదర్శి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

'కవితపై మోడీ కక్ష సాధింపు చర్యలు'

నవతెలంగాణ-నల్లగొండ

ఎమ్మెల్సీ కవితపై మోడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని బీఆర్ఎస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు మాలే శరణ్యరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. లిక్కర్ స్కామ్ విషయంలో ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈడీ విచారణలో ధర్మమే గెలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం వివక్ష చూపుతూ ఇబ్బందులకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే మహిళా బిల్లును పార్లమెంటులో పెట్టాలని డిమాండ్ చేశారు. డీకే అరుణ, బండి సంజయ్, అరవింద్ ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సవాల్ విసిరారు. తెలంగాణ బిడ్డలపై బురద జల్లాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకురాలు సంకు ధనలక్ష్మి, లక్ష్మి, దుబ్బ రూప, సరోజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రేషన్ దుకాణాల తనఖీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సివిల్ సప్లై అధికారులు శుక్రవారం పట్టణంలోని రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. పట్టణంలోని షాప్ నెంబర్ 5ను సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి బియ్యం నిల్వలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించగా 15 క్వింటాళ్ల 25 కిలోల బియ్యం తక్కువ ఉండడంతో ఆ షాపు నిర్వాహకుడు గంధం శ్రీనివాసపై 6ఏ కేసు నమోదు చేశారు. బియ్యం నిల్వలను పక్కనే ఉన్న షాప్ నెంబర్ 3 కు అప్పగించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విధిగా రేషన్ షాపులు తెరిచి లబ్ధిదారులకు బియ్యం సరఫరా చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ సురేందర్ సింగ్ తదితరులు ఉన్నారు.



పల్లెపహాడ్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

●ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పల్లెపహాడ్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పల్లెపహాడ్ గ్రామంలో ఎస్సీ కాలనీకి మంచినీరు రావడం లేదని తెలపడంతో గ్రామంలోని మౌలిక వసతులు కల్పన కోసం రూ.2,50,000 వ్యయంతో మంచినీటి పైపులైన్లను పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఎస్సీ కాలనీలో మంచినీరు రావడంలేదని తెలపడంతో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరుణ్ కుమార్‌ను పిలిపించి తక్షణమే పనులు పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలో కలియ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్మకొలను రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మమ్మ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తెమ్మ, బెండలపాడు సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ఆర్డబ్ల్యూ ఏఈ అరుణ్, కన్నెబోయిన సైదులుయాదవ్, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ కరపత్రం విడుదల

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని గర్నెకుంట గ్రామంలో శ్రీ గంగమ్మతల్లి జాతర సందర్భంగా శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామీన స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్ కరపత్రాన్ని శుక్రవారం కబడ్డీ ఆర్గనైజర్స్ కట్టెబోయిన ఏడుకొండలుయాదవ్, మెండె ఏడుకొండలు యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, మండల యువ నాయకులు నడ్డి నరేష్‌యాదవ్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు పల్లెబోయిన సత్యనారాయణ యాదవ్, మండల నాయకులు కలకొండ పరమేష్, చెవుల సైదులు, జానపాటి లక్ష్మణ్ యాదవ్, బీఆర్ఎస్వీ నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు కుంటిగొర్ల రాజశేఖర్, బీఆర్ఎస్వీ పెద్దవూర మండల నాయకులు కాంసాని వంశీ, యాదాల బిక్షమయ్య, శంకర్ పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి

●కేవీపీఎస్ ఆధ్వర్యంలో నివాళులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సెంటి మేరీ పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం ఆమె చేసిన పోరాటం మరువలేనిదన్నారు. స్త్రీల సమానత్వం కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. విద్యతోనే మహిళలు అభివృద్ధి చెందుతారని దృఢ సంకల్పంతో మహిళలకు విద్య అందించిన గొప్ప నాయకురాలని కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు పాపారావు, బొంగరాల వెంకటయ్య మౌనిక, విద్యారత్న, చంద్ర లీల, సంధ్య, లూర్దుమేరి, జ్యోతి, సిస్టర్ సునీత యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



నిడమనూరు : చదువుల తల్లి, అణగారిన వర్గాలకు అక్షరాలు నేర్పిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 126 వ వర్ధంతిని మండలంలోని ముకుందాపురంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, కందుకూరి కోటేష్, ముకుందాపురం గ్రామ శాఖ కార్యదర్శిలు మల్లికంటి చంద్రశేఖర్, పాలోజు సుదర్శన్, బొడ్డుపల్లి శ్రీకాంత్, అరవింద్, కళ్యాణ్, సలికంటి, పరుశరాములు, శ్రీను, పులి వెంకటేష్, కైలాష్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు పేద ప్రజలకు గొప్పవరం

నవతెలంగాణ-చివ్వెంల

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజల పాలిట గొప్ప వరమని ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్ అన్నారు.శుక్రవారం పాచ్యానాయక్‌తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీ, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేణుక, నరేందర్‌నాథ్, సూపర్వైజర్ శిరోమణి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి మధు, ఏఎన్‌ఎం మమత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



డీపీఓ యాదయ్య ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని చిన్నగారకుంటతండా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య శుక్రవారం అక్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరిని, వైకుంఠదామాన్ని సందర్శించారు.అనంతరం గ్రామ పంచాయితీ రికార్డులును పరిశీలించారు. అయన మాట్లాడుతూ శానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలని, చెత్త సేకరణ చేయాలని, ప్రతి శుక్రవారం మొక్కలకు నీరందించి కాపాడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ శాలిబాయ్, ఇన్‌చార్జి ఎంపీఓ చెరుకుపల్లి జానయ్య, పంచాయతీ కార్యదర్శి సతీష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో అనారోగ్య కారణాలవల్ల చికిత్స చేయించుకున్న పలువురి పేదవారికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను శుక్రవారం అందజేశారు.గ్రామానికి చెందిన మహేష్‌రెడ్డికి,కేఅరుణకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండా బ్రహ్మారెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య, సర్పంచ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం

నవతెలంగాణ-తుంగతుర్తి

సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమోఘమైందని ఆర్యవైశ్య సంఘం జిల్లా రాజకీయ చైర్మెన్ తాటికొండ సీతయ్య,వాసవి వనితా క్లబ్ అధ్యక్షుడు బందారు వీణవినయ్ అన్నారు.శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధశాఖల్లో, వ్యాపారరంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను గుర్తించి ఘనంగా సన్మానించి మాట్లాడారు.సమాజంలో ప్రతి మహిళ ఒక శక్తిగా ఎదగాలన్నారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలులు సుభాషిని,జ్యోతి, అంగన్వాడీ టీచర్లు పద్మ,చిన్మయమ్మ,సుజాత, మంజుల, వెంకటమ్మలను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు సంతోష్, తల్లాడ సూర్యకళ, ఈగ శ్రీదేవి, ఓరుగంటిస్రవంతి, ఓరుగంటి దీప్తి, విజయ, నాగమ్మ ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



అక్షర వ్యవసాయంలో పినాకిల్ విద్యార్థులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా శుక్రవారం పిల్లలు ఒకరోజు ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు.అక్షరాలు నేర్పడం అంటే పలకబలపమే కాదు బొమ్మలు, నాట్యం ద్వారా బోధన చేశారు. మన పిల్లల పట్ల మన గొప్ప కర్తవ్యం మొదట వారిని ప్రేమించడం, రెండవది వారికి నేర్పించడం. మన పిల్లలకు తమను తాము పరిపాలించుకునే జ్ఞానం మరియు సాధనాలను కలిగి ఉండేలా.. వారికి సమర్థవంతంగా నేర్పించడం అని జిజ్ఞాస కలిగించారు. అలాగే కొందరు విద్యార్థులు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులుగా పాత్ర పోషించారు.ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ చైర్మెన్ మదార్ మాట్లాడుతూ.. రాజకీయాలు అంటే ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవడమేనన్నారు.అవి సమాజంలోని సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తాయన్నారు.అనంతరం అక్షరాల వ్యవసాయంలో (ఒక్కరోజు ఉపాధ్యాయులు) పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని.. ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నతశిఖరాలు సాధించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,ఎంఈఓ బోయిని లింగయ్యఅన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై ప్రసంగించారు.విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా విద్యాబోధన చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు.నేటి సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత చాలా గొప్పదన్నారు.రాష్ట్రపతిగా ఎల్.వరుణ్, ఉపరాష్ట్రపతిగా సనా ఆలం,ప్రధానమంత్రిగా ఐశ్వర్య, కేంద్ర హోం శాఖ మంత్రిగా స్ఫూర్తి,గవర్నర్‌గా హారిక, సీఎంగా శ్రీకాంత్, హోంమినిస్టర్‌గా శ్రీవిద్య, ఐటీమినిస్టర్‌గా సునీత,ఆర్థిక శాఖ మంత్రిగా ఆయేషా ఆలం, విద్యాశాఖ మంత్రిగా శ్రీనిషిత,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా నిహారిక, చైల్డ్ వెల్ఫేర్ మినిస్టర్‌గా బి. వైష్ణవి,ఎమ్మెల్యేగా శివ,కలెక్టర్‌గా హర్షిత, ఎంఈఓగా పద్మజ, ఎస్పీగా ప్రవీణ్, డీఎస్పీగా ప్రవీణ్,పాఠశాల ప్రిన్సిపాల్‌గా మహేష్, కరస్పాండెంట్‌గా యాకు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మల్లయ్య,డైరెక్టర్లు ఎండి.నజీర్, వెంకటగోపాల్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

మన ఊరు- మనబడి పనులు పూర్తిచేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని సోలిపేట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఎంపీపీ ఎస్ పాఠశాలలయందు మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపడుతున్న డైనింగ్ హాల్, టాయిలెట్స్ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో మండలంలోని పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూరుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విజయలక్ష్మీ, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వెంకటరెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈనెల నెల 15 నుండి 29 వరకు...

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనచైతన్య యాత్రలు

- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం
- పేదలను దోచి పెద్దల కడుపు నింపుతున్న మోడీ ప్రభుత్వం
- డబుల్ ఇంజన్ అంటే మోడీ, అమిత్‌షా,అదాని, అంబానిలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుండి 29 వరకు జన చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. మార్చి 29 వ తేదిన హైదరాబాద్‌లో జరిగే ముగింపు యాత్రలకు జాతీయ నాయకులు బృందాకరత్,సీతారాంఏచూరి హాజరవుతారని తెలిపారు.శుక్రవారం సూర్యాపేటలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో దేశ భవిష్యత్ ప్రమాదంలో పడిందన్నారు. మోడీ పాలనలో అప్పులు పెరిగి పోయాయని విమర్శించారు. కేంద్రప్రభుత్వం అదాని, అంబానీల కోసమే పరిపాలన చేస్తుందన్నారు.డబుల్ ఇంజన్ సర్కారు అంటే మోడీ, అమిత్ షా, అదాని, అంబానిలేనని విమర్శించారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.పేదలకు ఇండ్ల నిర్మాణం, పోడుభూములపంపిణీ, ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు ప్రతిపక్ష పార్టీల నాయకుల మీద తప్పుడు కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారన్నారు.

మైనారిటీల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-కోదాడరూరల్



మైనారిటీల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషలక్ష్మీనారాయణ అన్నారు.శుక్రవారం పట్టణంలోని మెప్మాకార్యాలయంలో మైనార్టీ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి మాట్లాడారు.ప్రభుత్వం మైనార్టీలు స్వయం ఉపాధి సౌకర్యాలు కల్పించుకునేందుకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు అందజేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే చేయూతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బ్యాంకులతో రుణాలు ఇప్పించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి కి,యువతకు శిక్షణ, ఉపాధిని అందించటం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడం, వారి సామాజిక అభివృద్ధికి ,ఆర్థిక పరిస్థితి మెరుగు పడేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి,కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు,తీపిరిశెట్టిరాజు, ధరావత్ స్వామినాయక్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శిగా చింతకాయల రాము

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన చింతకాయల రామును ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ తెలిపారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.తన మీద ఉన్న నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి,ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగని నాగన్నగౌడ్‌కు కృతజ్ఞత తెలిపారు.జిల్లాలో సంఘం బలోపేతానికి గ్రామస్థాయి నుండి కృషి చేస్తానన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు.

సావిత్రిబాయిపూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట

మనువాదం మెజారిటీ ప్రజలకు చదువును నిషేధిస్తే నేటి ఈ నాగరిక సమాజానికి అక్షర దివిటి అందించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయిపూలే అని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు.ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నలంద జూనియర్ కళాశాలలో సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మెజారిటీ ప్రజలను అణిచి ఉంచడానికి అజ్ఞానంలో ఉంచడానికి మనుస్మృతి చదువును నిషేధించిందన్నారు.ఈ దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడానికి మెజారిటీ ప్రజలకు చదువు నేర్పడానికి తుదిశ్వాస వరకు కృషిచేసిన సావిత్రిబాయిపూలేను సమాజమంతా స్మరించుకోవాల్సి ఉందన్నారు.పేదలకు సామాజిక సేవ చేయడం,వారి జీవితాల్లో మమేకం కావడం ఆమె ప్రత్యేకత అన్నారు.నాడు సావిత్రిబాయిపూలే అస్పృశ్యులు మహిళల చదువుపై ప్రత్యేకదృష్టి సారించిందన్నారు.ఆమె ఆశయాలకు తిలోదకాలిస్తూ నేటి కేంద్ర బీజేపీ సర్కార్ నూతన విద్యావిధానం పేరుతో దళితులు,పేదలను ఉన్నతవిద్యకు దూరం చేసే కుట్రలు చేస్తుందన్నారు.ఆ ముసుగులో మనువాదం ప్రవేశపెడుతుందన్నారు.ఆర్ఎస్ఎస్ మనువాదులు పేపర్ మీద గీసిన బొమ్మ మాత్రమే సరస్వతి అయితే, ఈ దేశ ప్రజలకు చదువు నేర్పిన అమ్మ సావిత్రిబాయిపూలే అని కొనియాడారు.ఆమె తుది శ్వాసవిడిచే సమయంలో ప్లేగు వ్యాధి సోకిన వారికి వైద్య సేవలందిస్తూ అదే వ్యాధి ఆమెకు సోకి మరణించారని చెప్పారు.ఆమె స్ఫూర్తితో మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని, మహిళాహక్కులు, చట్టాల అమలుకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కొలిచలమ శ్రీనివాస్,కేవీపీఎస్ జిల్లా నాయకులు కొండేటిఉపేందర్, కావేరి, సునీత,లక్ష్మీ మానస, కల్పన,రజిత,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



కళాశాలలో సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి

మున్సిపాలిటీ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మున్సిపల్ పాలకమండలి భాగస్వాములై తిరుమలగిరి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకోవాలని శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావుతో కలిసి బడ్జెట్‌పై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదాయాన్ని మెరుగుపరుచుకుంటూ పట్టణ అభివృద్ధికి విస్తృతంగా కృషి చేయాలని కౌన్సిల్లో చర్చించి తీర్మానం మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.ఖర్చులను తగ్గించుకుంటూ, ఆదాయాన్ని జాగ్రత్తగా వాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఉండేలా పాలక మండల సభ్యులు కృషి చేయాలని తెలిపారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పన్నువసూలకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నిధులు 15 కోట్లా 38 లక్షలు మున్సిపల్ ఆదాయం ద్వారా నిధులు 2 కోట్లా 63 లక్షలు మొత్తం 18 కోట్లా 15 లక్షలా 16 వేల రూపాయలు అని తెలిపారు. 2023-24 లో తిరుమలగిరి మున్సిపల్ సొంత రాబడి కింద పన్నుల రూపంలో120.03 లక్షలు, అద్దెలు, ఫీజుల ద్వారా 69.21 లక్షలు, పారిశుధ్య విభాగం ద్వారా 8.72 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా 65.20 లక్షలు, మొత్తం రూ.263.16 లక్షల ఆదాయం అంచనా నమోదు చేయబడినదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల కోసం ల్యాండ్ బ్యాంకింగ్ ద్వారా ప్రభుత్వ స్థలాలను కేటాయించి ప్రభుత్వ భవనాలు మల్టీపర్పస్ స్టేడియం, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణాలకు త్వరలో స్థలాలను కేటాయించి భవన నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు వార్డుల వారీగా డ్రైన్లు, సీసీరోడ్లు,విద్యుత్ స్తంభాల కొరకు శాసనసభ్యుల దృష్టికి తీసుకొని రాగా వెంటనే అంచనావేసి సంబంధిత అధికారులు నివేదిక అందించాలని ఆదేశించారు.మున్సిపాలిటీలో ప్రజలకు అవసరమైన పనులకు నిధుల కొరతలేదన్నారు.అధికారులు అంచనా వేసి ఇవ్వాలని తెలిపారు.అమృత పథకం ద్వారా 30 కోట్ల రూపాయలతో తిరుమలగిరి పట్టణ తాగునీటికోరకు తగు చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం మున్సిపాలిటీలోని వెజ్,నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణస్థలం, నూతన నిర్మాణం చేపట్టనున్న మున్సిపాలిటీ భవనస్థలం, పట్టణంలోని వార్డులలో పనులు చేపట్టనున్నడయినేజీలను ఎమ్మెల్యే, కలెక్టర్ ఎస్.వెంకట్రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రజినిరాజశేఖర్, కౌన్సిలర్లు, తహసీల్దార్లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, కల్లెట్లపల్లి శోభన్‌బాబు పాల్గొన్నారు.



కార్యాలయానికి ఆలస్యంగా విచ్చేసిన ఇన్‌చార్జి ఎంపీడీఓ

- ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్డీఓ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆర్డీవో రాజేంద్రకుమార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.కాగా కార్యాలయానికి ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, కొందరు సిబ్బంది సమయానికి కార్యాలయానికి రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకపైన కార్యాలయానికి సమయానికి రావాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పంచాయతీ రికార్డులను, నర్సరీ, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరును పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ పాటించాలని, ఆహారపదార్థాలను పరిశీలించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఇన్‌చార్జి ఎంపిడిఓ బాణాల శ్రీనివాస్, విద్యాధికారి రవి, ఇన్‌చార్జి ఎంపీఓ జానయ్య, ఏపీఓ రవి, ఆర్ఐ సుందరిమట్టయ్య, కార్యదర్శి చంద్రశేఖర్, అంగన్వాడీలు ఊర్మిళ, విజయ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.





ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-మునగాల

ఈ నెల14 కలకోవ గ్రామంలో జరిగే మత్స్య కార్మిక సంఘం సొసైటీ ఎన్నికలను అధికారులు సజావుగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని కలకోవలో పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఎన్నికను శాంతియుతంగా జరిగే విధంగా సహకరించాలని సూచించారు.కలకోవ గ్రామంలో మత్స్యసహకార సొసైటీ ఎన్నికలను ప్రతిసారి ఆపడం వలన అధికార పార్టీకి ఒరిగిదే ఏముందని ప్రశ్నించారు.బీఆర్ఎస్ రాష్ట్రంలో వామపక్ష పార్టీలతో కలిసి పని చేయాలని రాష్ట్ర నాయకత్వం అంటుంటే గ్రామాలలో మాత్రము ఆ పార్టీ నాయకులు ఘర్షణలకు దిగడం విడ్డూరంగా వుందన్నారు.గ్రామంలో దాడులు, దౌర్జన్యాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడం శోచనీయమన్నారు.ఇలాంటి తప్పుడు పద్ధతులను మానుకోవాలని హితవు పలికారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతతత్వాన్ని ప్రేరేపిస్తూ మతవిద్వేషాలను రెచ్చగొడుతుందని విమర్శించారు.కులాలు,మతాల సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని చిచ్చు పెడుతుందని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఎన్నిమిదన్నరేండ్లవుతున్నా రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఒరిగింది ఏమిలేదని విమర్శించారు.కార్మికులకు, మహిళలకు అనేక రకాలుగా వాగ్దానాలు చేసి వాటిని విస్మరించిందని తెలిపారు.అధికారంలోకి రాకముందు విదేశీ బ్యాంకులలో ఉన్న నల్లధనాన్ని బయటకి తీసి ప్రజల అకౌంట్‌లో రూ.15లక్షలు వేస్తానని చెప్పిన మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు.రానున్న ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీ రాములు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, కోటగోపి, ఏకలక్ష్మి, మండల కమిటీ సభ్యులు ఎస్‌కె.సైదా, బచ్చలకూర స్వరాజ్యం, స్టాలిన్‌రెడ్డి, బి.ఉపేందర్, బి.మంగయ్య ఎం.గోపయ్య ఎం.వెంకటాద్రి, వెంకటకోటమ్మ, బోళ్ళకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.



వైభవంగా శ్రీ అలివేలు మంగసమేత పద్మావతి వెంకటేశ్వరస్వామిబ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-చివ్వెంల

వందేండ్ల చరిత్ర కలిగిన శ్రీ అలివేలు మంగ సమేత పద్మావతి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి. మండల పరిధిలోని బండమీద చందుపట్లలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.స్వామివారికి ప్రత్యేక పూజలు, పుష్పయాగం, చక్ర హరిస్నానం ఘనంగా జరిపించారు. అనంతరం గ్రామంలోని వీధులలో స్వామివారిని ప్రత్యేక రథంపై భక్తుల నడుమ కోలాటాలు, నృత్యాలతో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు, సర్పంచ్ బోయిళ్ళ కృష్ణ, ఉపసర్పంచ్ శివరాత్రి కృష్ణ, పురోహితులు ముడుంబై లక్ష్మీనర్సింహాచార్యులు, నాగరాజాచార్యులు, ఆలయ కమిటీచైర్మెన్ ముద్ద వెంకన్న, కమిటీ సభ్యులు శిగ శ్రీను, పూర్ణచంద్రరావు, శిగ వీరస్వామి, గుద్దేటి చిన్న వెంకన్న, శోభన్‌బాబు, పిల్లి శ్రీనివాస్, ఆంజనేయులు,రమేష్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుతుంటే ఏం చేస్తున్నావు

- తహసీల్దార్‌పై కలెక్టర్ సీరియస్

వతెలంగాణ-మోతె

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుతుంటే నీవు ఏం చేస్తున్నావని కలెక్టర్ వెంకట్రావు తహసీల్దార్ యాదగిరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.అందులో ఉన్న మైదానాన్ని మట్టితో చదును చేసి మొక్కలు పెంచాలని ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు.రాఘవపురం ఎక్స్‌రోడ్‌లోనిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.కంటి వెలుగులో వైద్యాధికారి లేకపోవడంతో ఆమెకు మేమె జారీ చేశారు.నర్సరీలను పరిశీలించి మొక్కలకు బాగా నీళ్ల పోయాలని సూచించారు .సంబంధించిన రక్షకులు ఎటుపోయారని అడిగి తెలుసుకున్నారు. ఇవాళపురంలో డబుల్ బెడ్ రూమ్ సందర్శించి శిథిలావస్థకు చేరుకోవడంతో సంబంధించిన లిస్టు నాకు చూయించకుండా ఎమ్మెల్యే దగ్గర ఎన్ని రోజులు ఆ లిస్టు ఉంచుతూ లబ్దిదారులకు పంచకుండా కాలయాపన చేస్తావని హెచ్చరించారు.మెగాపల్లె ప్రకృతివనాన్ని సందర్శించి బాగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.మెగాపల్లె ప్రకృతికి నీళ్ల సప్లయి చేసే రైతుకు నీళ్ల బిల్లు ఇప్పటివరకు రాలేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.ఆయన వెంట తహసీల్దార్ యాదగిరి,ఆర్ఐ మన్సూర్అలీ, ఈసీ శ్రీనివాస్,పంచాయతీ అధికారి నాగరాజు ఉన్నారు.

ప్రోటోకాల్ ప్రకారం నన్ను ఆహ్వానించలేదు

- వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో ఈనెల 8వతేదీన డయాలసిస్ యూనిట్ కేంద్రాన్ని ప్రారంభించారని, ఆ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తనకు ఎటువంటి ఆహ్వానం పంపించలేదని,తనను అగౌరవపరిచిన ప్రభుత్వాస్పత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు మున్సిపల్‌చైర్‌పర్సన్ శిరీష శుక్రవారం ఫిర్యాదు చేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా ప్రజాప్రతినిధిగా, పట్టణ ప్రథమ పౌరురాలుగా తనను అవమానించడం సరికాదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

గొర్రెలు, మేకల పెంపంకదారుల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



గొర్రెలు, మేకల పెంపకందారుల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తున్నానని షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ అన్నారు. పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య , మోట కొండూరు వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్యాద పాక నాగరాజు, దాసి సంతోష్ , పత్తి వెంకటేష్ పాల్గొన్నారు.

జెడ్పీ సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ -భువనగిరిరూరల్



జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు జరగాల్సి ఉండగా 11:30 వరకు ఎవరు హాజరు కాకపోవడం, జెడ్పీటీసీలకోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు జెడ్పీ సీఈఓ సిహెచ్.కృష్ణారెడ్డి తెలిపారు. గతంలోనూ ఈ విధంగానే కోరం లేక వాయిదా పడగా, ఇది రెండవసారి. కొంతమంది ఎంపీపీలు సమావేశానికి హాజరయ్యారు. సమావేశం వాయిదా విషయం తెలవక వచ్చినట్లు తెలిపారు.

13న చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ విస్తృత సమావేశం

- జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ - భువనగిరి



సీపీఐ(ఎం) జిల్లా స్థాయి విస్తృత సమావేశం ఈ నెల13న చౌటుప్పల్ పట్టణం లోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు జెండా విష్కరణతో ప్రారంభమవుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ రాజకీయ విధానాన్ని వివరించడంతో పాటు భవిష్యత్ కర్తవ్యాలు చర్చించనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరుకానున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా, మండల కమిటీలు పార్టీ గ్రామ శాఖా కార్యదర్శులు, జిల్లా ప్రజా సంఘాల ప్రాక్షన్ కమిటీ సభ్యులు, పార్టీ సభ్యులైన సర్పంచ్, ఎంపీటీసీలు, కౌన్సిలర్స్, ఉపసర్పంచ్‌లు, చైర్మెన్లు హాజరు కావాలని కోరారు.

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లుచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాన్ఫరెన్స్ హాలులో పదవ తరగతి పరీక్షల ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులతో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 3 వ తేదీ నుండి 13వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 9.30 గంటల నుండి 12.30 గంటల వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను అధికారులు పరస్పర సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 267 ఉన్నత పాఠశాలలకు సంబంధించి 51 పరీక్షా కేంద్రాల ద్వారా 9059 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్స్ పనిచేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పోలీసు శాఖ ప్రశ్నా పత్రాల స్టోరేజీ, తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు ప్రారంభమై ముగిసేంత వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వైర్లెస్ సెట్ తో ఒక అధికారి ఎల్లవేళలా అందుబాటులో వుండాలని, పరీక్షా కేంద్రాల వద్ద జీరాక్సు సెంటర్లు మూసివుంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్స్, హెల్త్ కిట్స్ అందుబాటులో వుంచాలని తెలిపారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి కెవి ఉపేందర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణరెడ్డి, విద్యాశాఖ పరీక్షల నిర్వహణ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, నీటి పారుదల శాఖ ఇఇ లక్ష్మణ్, ఆర్టీసీ డీఎం శ్రీనివాసగౌడ్, పోస్టల్ శాఖ అధికారి భూమయ్య, టౌన్ సీఐ జగదీశ్వరరెడ్డి, డాక్టర్ వినోద్, ట్రాన్స్‌కో డీఈ శ్రీనివాసచారి, ఎస్టిఓ వాజీద్ అలీ, గంగరాజన్ , అధికారులు పాల్గొన్నారు.



గొల్ల కురుమలు ఆర్థికంగా బలపడేందుకు గొర్రెల పంపిణీ పథకం

నవతెలంగాణ-చౌటుప్పల్

గొల్ల కురుమలు ఆర్థికంగా బలపడేందుకు సీఎం కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకం ప్రవేశపెట్టారని తెలంగాణ రాష్ట్ర షిప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో లబ్దిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీచేశారు. వంద కేజీల ఫీడ్, బలం మందులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గొల్ల కురుమలు ఈ పథకాన్ని ఉపయోగించుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. గొర్రెలను తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలో ఎక్కడైనా తెచ్చుకోవచ్చని సూచించారు. మునుగోడు నియోజకవర్గంలో మొత్తం 93 కోట్ల రూపాయలు లబ్ధిదారుల అకౌంట్లలో వేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులే నేరుగా వెళ్లి గొర్రెలు కొనుక్కునే విధంగా వెసులుబాటు కల్పించిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఒక లక్షా 58వేల రూపాయలు అకౌంట్‌లో వేయడం జరిగిందని తెలిపారు. వేరే రాష్ట్రాల్లో యాదవులు, కురుమలకు ఇలాంటి స్కీములు లేవన్నారు. గొర్రెల యూనిట్లను ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చే సమయంలో అధికారులు పాదర్శకంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, సహాయ సంచాలకులు డాక్టర్ సంజీవరావు, డాక్టర్ గోపి రెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ బూర్గు చంద్రకళకృష్ణారెడ్డి, ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, ఉపసర్పంచ్ బోరెం ప్రకాశ్‌రెడ్డి, గొర్రెల పెంపకందారుల జిల్లా డైరెక్టర్ బండారు నర్సింహా, మార్కెట్ మాజీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గిరికటి నిరంజన్‌గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు కొండె శ్రీశైలం, గుండెబోయిన అయోధ్యయాదవ్, చిన్నం బాలరాజు, కొత్త పర్వతాలు, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, సుర్కంటి రాంరెడ్డి, పశువైద్యాధికారులు శ్రావణ్‌కుమార్, పృథ్వీరాజ్, అభినవ్ పాల్గొన్నారు.

మాణిక్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మహబూబ్ నగర్ -రంగారెడ్డి - హైదరాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాణిక్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ మండలంలోని జిల్లా పరిషత్ తుక్కాపూర్, బండ సోమవారం, చందుపట్ల, కూనూరు,రాయగిరి , బస్వాపూర్ , తిమ్మాపూర్ , హన్మాపూర్, అనంతారం పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కలకోట రాజగోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ పక్షపాతిగా దాదాపు 40 సంవత్సరాలు ఉద్యమమే ఊపిరిగా ఉన్నటువంటి మాణిక్య రెడ్డి కి ప్రథమ ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులిపాటి మురళి, ప్రధాన కార్యదర్శి సోమ సత్తిరెడ్డి, జిల్లా ఆడిట్ సభ్యులు గుజ్జ బాలయ్య, జిల్లా పత్రిక కన్వీనర్ పిల్లి గోపాలకృష్ణ పాల్గొన్నారు.



రామన్నపేట :

భూదాన్‌పోచంపల్లి : మహబూబ్‌నగర్ ,రంగారెడ్డి ,హైదరాబాద్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాణిక్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి కోరారు శుక్రవారం మండలంలో వివిధ పాఠశాలలో ఉపాధ్యాయుల ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలుగా ఉపాధ్యాయ ఉద్యమంలో కార్యకర్తగా పనిచేస్తూ, నిబద్ధతతో ఉపాధ్యాయులకు సేవ చేస్తున్న మాణిక్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ రెడ్డి,అనురాగ్, సోమిరెడ్డి,శంభులింగా రెడ్డి,అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం పోరాడే టీఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బోజన విరామ సమయంలో మెరుపు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాణిక్ రెడ్డి తన సర్వీస్ మొత్తం విద్యారంగ సేవకే అంకితమయ్యారన్నారు. రిటైర్ అయి కూడా ఎలాంటి ఇతర వ్యాపారాల్లో పాల్గొనకుండా కేవలం విద్యారంగ సేవకే తన పూర్తి సమయాన్ని వెచ్చిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, పూర్వ జిల్లా కార్యదర్శి మట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -బొమ్మలరామారం



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సుర్వి గోవింద్ గౌడ్ అన్నారు .శుక్రవారం మండలంలో మేడిపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి సమస్యలు ఉన్న ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లత నరసింహ,ఉప సర్పంచ్ కొమరాజు అర్చన, వార్డు సభ్యులు ,పి హెచ్ సి వైద్యులు శ్రవణ్ కుమార్, అంగన్వాడి టీచర్, ఆశా వర్కర్లు పిహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణలో ఆధునిక దోబిఘాట్లు

నవతెలంగాణ-చౌటుప్పల్



ఆర్థికంగా, రాజకీ యంగా, సామాజికంగా వెనుకబడి ఉన్న రజకుల అభివృద్ధి కోసం దేశానికే రోల్ మోడల్‌గా 141 చోట్ల ఆధునిక దోబిఘాట్ల నిర్మాణం కోసం 282 కోట్ల రూపాయలు మంజూరుచేస్తూ సీఎం కేసీఆర్ ఉత్తర్వులు జారీచేశారని రజకసంఘాల సమితి రాష్ట్ర ఛీఫ్ అడ్వయిజర్ కొండూరు సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చాకలి అయిలమ్మ విగ్రహం వద్ద స్థానిక రజకులు ఏర్పాటుచేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాతరాజు యాదగిరి, కానుగు శివ, మలిగె బాలకృష్ణ, ఫక్కీర్, కుమార్, రాజు, రమేశ్, నర్సింహా, శివ, శంకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రైతులు లాభసాటి పంటలపై దృష్టి సారించాలి

- రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్



రైతులు లాభసాటి పంటలపై దృష్టి సారించాలని, అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకోగల్గుతారని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మోత్కూరు మండలం దత్తప్పగూడెంలో రైతు కంచర్ల వేణుగోపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం 7 ఎకరాల్లో శుక్రవారం ఆయిల్ ఫామ్ మొక్కలు పెడుతుండగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ లో ఆయిల్ ఫామ్ పంటకు మంచి డిమాండ్ ఉందని, తక్కువ పెట్టుబడితో సాగు చేసే ఆయిల్ సాగుతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్ రెడ్డి, ఎలుగు సోమయ్య, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ మమత తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు లక్ష్యసాధన అవసరం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు లక్ష్య సాధన అవసరమని ఏకశిలా విద్యాలయాల కరస్పాండెంట్ చిర్ర ఉపేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం (వి ఆర్) వెంకటరమణ కళాశాల విద్యార్థుల ప్రెషర్ డే కళాశాల ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కఠోరంగా శ్రమిస్తే, లక్ష్య సాధన వైపు సులువుగా ప్రయాణించి ,తక్కువ సమయంలో ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు అని చెప్పారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిర్ర ఉపేందర్ రెడ్డిని శాలువా,మేమేంటతో ఘనంగా సన్మానించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ కటకం వెంకటరామయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఉప్పల్ రాజు, అధ్యాపకులు కృష్ణ కుమార్,పరశురాములు,కమలాకర్,మధుసూదన్, భాస్కర్, వీరాచారి, ఉపాచారి, మానస, సునంద, నాగేశ్వర్, యశ్వంత్, స్వాతి, స్రవంతి, సింధు పాల్గొన్నారు.

రామన్నపేటకు చేరిన వీఆర్ఏల పాదయాత్ర

- సంఘీభావం తెలిపిన సీఐటీయూ, ప్రజానాట్యమండలి

నవతెలంగాణ- రామన్నపేట



వీఆర్ఏ లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఏల హక్కుల సాధన సమితి పేరుతో మునుగోడు నుండి యాదగిరిగుట్ట వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర మూడవరోజు అయినా పాదయాత్ర శుక్రవారం రామన్నపేట మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు కందుల హనుమంతు పాదయాత్రకు స్వాగతం పలికి, సంఘీభావం తెలిపి వీఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వీఆర్ఏ హక్కుల సాధన సమితి చైర్మెన్ ఆర్ విజయ్, కన్వీనర్లు కావలి సత్యనారాయణ, నార్ల శ్రీనివాస్ ముదిరాజ్, ముదాం చిరంజీవి ముదిరాజ్ వారు మాట్లాడుతూ గతంలో నిర్వహించిన 80 రోజుల సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల ప్రతినిధులతో చర్చలు జరిపి మునుగోడు ఎన్నికలు ముగియగానే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు వాటి ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు. ఈ నెల 12 న యాదాద్రి లో వీఆర్ఏల బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ పాదయాత్రలో వీఆర్ఏ హక్కుల సాధన సమితి కో చైర్మన్ లక్ష్మల్ల నరసింహారావు, లక్ష్మీనారాయణ, కో కన్వీనర్లు కూన రాజేందర్, కమిటీ సభ్యులు రత్నం, భాషమోని మల్లేష్, రాంబాబు, కిలారి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎంగా ఉమేశ్, కలెక్టర్‌గా అశ్విత, డీఈఓగా మణిశరణ్య, జెడ్పీచైర్మెన్‌గా భువన, అదనపు కలెక్టర్‌గా తులసి, మరికొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్పంచ్ కొర్పూరి సైదులు, ఎంపీటీసీ శ్రీశైలం బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మల్లేశం, ఉపసర్పంచ్ యమున, ఎస్ఎంసీ చైర్మన్ రాణి, వైస్‌చైర్మన్ నిర్మల, ఉపాధ్యాయులు భూపాల్‌రెడ్డి, సునంద, అవనిజ పాల్గొన్నారు.

మానవీయ సమాజంపై సెమినార్

నవతెలంగాణ - భువనగిరి

అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా సామాజిక చైతన్య సమితి సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని స్టాన్ ఫోర్డ్ మహిళ డిగ్రీ కళాశాలలో సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి అధ్యక్షతన మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు..మానవీయ సమాజంపై సెమినార్ నిర్వహించారు.ప్రధాన వక్తగా హాజరైన డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధికార పత్రిక 'అధ్యాపక జ్వాల ఎడిటర్ జి.కళావతి మాట్లాడారు. యువతలో వైవాహిక సంబంధాల్లో వచ్చే ప్రేమ పూర్వక,ఉన్నతమైన మార్పులను తల్లి దండ్రులు నిర్దాక్షిణ్యంగా వ్యతిరేకించడానికి కారణం సోషల్ షాడిజమని వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక చైతన్య సమితి అధ్యక్షులు శేక్ హమీద్ పాష,కళాశాల ప్రిన్సిపల్ కర్తాల శ్రీనివాస్,రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీవాసాచార్యులు, కాచరాజు జయప్రకాష్ కాశపాక మహేష్,.బట్టు రామచంద్రయ్య ప్రజాగాయని విజయ,అపర్ణ, సుశీల పాల్గొన్నారు.

14న జూలూరు పీఏసీఎస్ ఎదుట ధర్నా

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి



మండల పరిధిలోని జూలూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎదుట జరిగే ఈనెల 14వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి కోరారు. శుక్రవారం స్థానికంగా విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ రైతాంగానికి అన్ని విధాలా ప్రభుత్వం నుండి సహకారం అందించడానికి ఏర్పాటుచేసిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నేడు అవినీతికి అడ్డాగా మారిందన్నారు. రైతుల నుండి వచ్చిన వడ్డీలు చెల్లిస్తుంటే ఆ వడ్డీలను సొసైటీ ఖాతాలో జామ చేయలేదన్నారు. రైతుల సొమ్మును యథావిధిగా ఖాతాలలో జామ చేయాలన్నారు. రూ.44 లక్షలను వెంటనే రికవరీ చేయాలని అవకతవక లకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాజయకులు కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి , మంచాల మధు , దాసరి రాజు బుగ్గ లక్ష్మయ్య పాల్గొన్నారు.

వాహనాలు సీజు

నవతెలంగాణ -ఆలేరు టౌన్



మండల కేంద్రంలో శుక్రవారం భువనగిరి మోటార్ వైకిల్ ఇన్‌స్పెక్టర్ హింమ్రాన్ హైమద్ స్పెషల్ డ్రైవ్ చేసి 4 వాహనాలకు త్రైమాసిక పన్ను కట్టనందుకు కేసులు రాసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో టాక్సీలు కట్టి వాహనాలను నడుపు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లిలారీ ఓనర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పత్తి వెంకటేష్, మాజీ అధ్యక్షులుమొరిగాడి మల్లేశం, బోడప్పట్ల రాజు, సుంకరి రఘు, లైట్ మోటార్ అసోసియేషన్ అధ్యక్షులు మండల రామ్మూర్తి, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు దయ్యాల సంపత్, ఎండి మహమూద్, ఎర్రం నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

నవతెలంగాణ -వలిగొండ

మేజర్ గ్రామపంచాయతీలో శాశ్వత పంచాయతీ కార్యదర్శిని వెంటనే నియమించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ ప్రభుత్వాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాలుగు నెలల క్రితం పంచాయతీ కార్యదర్శి అవినీతి ఆరోపణల మీద సస్పెండ్ అయినట్టు తెలిపారు. అప్పటినుండి ఇన్‌చార్జి కార్యదర్శి నియమించారని, వలిగొండ మేజర్ గ్రామపంచాయతీకి రెండు గంటలకు రావడం వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. మార్చి ఆర్థిక సంవత్సరం కావడంతో అనేక ఆర్థిక అంశాలు వెనుకబడి రూ.లక్షల్లో ఆదాయం నష్టపోతున్నట్లు తెలిపారు. వెంటనే శాశ్వత కార్యదర్శిని నియమించాలని కోరారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -రామన్నపేట

ఆర్టీసీని రక్షించడం కోసం ఆర్టీసీ చేసే సేవలను సద్వినియోగం చేసుకోవాలని నార్కట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటమ్మ కోరారు. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని సర్నేనిగూడెం గ్రామాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్నే రాణి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఆర్టీసీ అధికారులు సిహెచ్ఎమ్.చారి, యాసిన్ అలీ, కృష్ణ, ఆర్టీసి అద్దె బస్ యజమాని సంతోష్ రెడ్డి, ఉపసర్పంచ్ ఏమ్ శోబన్ బాబు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సొంత నిధులతో రహదారి తాత్కాలిక మరమ్మతులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని చెట్ల ముకుందాపురం నుండి తిమ్మారెడ్డిగూడెం వరకు గల రోడ్డును శుక్రవారం చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన కొండమీది గోవిందరావు సొంత నిధులతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.ఈ సందర్భంగా జేసీబీ,ట్రాక్టర్లతో గుంతలు పూడ్చడం, మురికి నీరు రోడ్డుపైకి రాకుండా కాలువలు తీశారు.త్వరలో మంత్రి జగదీశ్‌రెడ్డి మంజూరు చేసిన నిధులతో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడ్తామన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీత వీరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారన్నారు. కాగ జిల్లా కలెక్టర్ గా ఎం నాగవీర, విద్యాశాఖ మంత్రిగా మచ్చ విష్ణువర్ధన్, ప్రధానోపాధ్యాయులుగా ఎం భువనేశ్వర్ బాధ్యతలు నిర్వహించారు. పాఠశాలలో పిల్లల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ నాగయ్య ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉరుగొండ జానకమ్మరాధాకృష్ణ, మండల విద్యాధికారి రవి, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ మండలఅధ్యక్షులు ఒగ్గు సోమన్న జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.



అనంతరం సోమన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చలిగంటి పుల్లయ్య, చట్టు వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి నాగేశ్వరరావు, కొలిపాక వంశీకృష్ణ, పాలకూరి రవి, మీసాల నాగయ్య, బొల్లికొండ వీరాస్వామి పాల్గొన్నారు.

కంటివెలుగు దేశానికి ఆదర్శం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు పథకం దేశానికే ఆదర్శమని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండలపరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనియాకుల కోటమ్మ సత్యనారాయణ, అనాజిపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, డాక్టర్లు స్రవంతి, స్వాతి, బీఆర్ఎస్ నాయకులు కొండ జానకిరాములు, మామిడి పరంధాములు, మండాది పిచ్చయ్య, బుజ్జయ్య, మామిడి శోభన్, బాలుమల్లు, రవియాదవ్, ఏఎన్ఎంలు సుభద్ర, లక్ష్మీ,మధు, వెంకటరమణ, ఆశాలు కవిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

11, 12వ తేదీలలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 11,12 వ తేదీలలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులను తెలంగాణ మీడియా అకాడమీ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు టీయూడబ్ల్యూజే-143 యూనియన్ నాయకులు శుక్రవారం తెలిపారు. సమావేశానికి జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలు గాదరికిషోర్, బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికా యుగంధర్‌రావు, మున్సిపల్‌చైర్‌పర్సన్ అన్నపూర్ణ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ హాజరవుతున్నట్టు తెలిపారు. తరగతులను జర్నలిస్టులు సద్వినియోగం చేసు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి,ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దుగ్గి ఉషశ్రీ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొంతగాని రమేష్,జిల్లా నాయకులు దూళిపాల శ్రీనివాస్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండ్ల నాగరాజు,నక్కనరేశ్, తండు నరేష్,వి.మహేష్, జానిపాషా పాల్గొన్నారు.

పాముకాటుతో రైతు మృతి

నవతెలంగాణ-అర్వపల్లి

పాముకాటుతో రైతు మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది.కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన చెందిన గీస వీరయ్య(52) పొలం వద్దకు పనిచేస్తుండగా పాముకాటు వేయడంతో ఇంటికి వచ్చి ఆస్పత్రికి తీసుకెళ్లే లోపు మృతి చెందాడు.మృతుడు గతంలో మూసీడైరెక్టర్‌గా పనిచేశారు.మృతునికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

మీడియా శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

- మీడియా అకాడమీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే జర్నలిస్టుల శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని పాత్రికేయులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మీడియా అకాడమీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు తెలిపారు.శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నేడు, రేపు పాత్రికేయులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ తరగతులను మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించనున్నారన్నారు.రెండు రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులలో పాత్రికేయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.జర్నలిస్టు సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమనిధి ఏర్పాటు చేశారన్నారు.వీటిలో రూ.42 కోట్లు విడుదలవారీగా జర్నలిస్టుల సంక్షేమానికి ఖర్చు చేశామన్నారు.మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయల చొప్పున అందించామన్నారు.నేటి వరకు 456 మంది మృతి చెందిన జర్నలిస్టులకు కుటుంబాలకు అందించామన్నారు.అదేవిధంగా ఆపద సమయంలో ఆదుకోవడానికి నెలకు రూ.3000 చొప్పున ఐదేండ్ల పాటు మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు అందిస్తున్నట్లు వివరించారు. కోవిడ్ సమయంలో సైతం కోవిడ్ బారిన పడిన 3965 మంది జర్నలిస్టులకు



రూ.5.57కోట్లు అందివ్వడం జరిగిందన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణాతరగతులలో అనుభవజ్ఞులై న జర్నలిస్టులతో వివిధ అంశాలపై శిక్షణ అందించి వారికి సర్టిఫికెట్ అందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల సమాచారఅధికారి రమేష్‌కుమార్, డీఐఈ మల్లేశ్, ఏవో పూర్ణచంద్రరావు, ఓఎస్‌డీ రెహమాన్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల హక్కుల కోసం సావిత్రిబాయిఫూలే జీవితం అంకితం

నవతెలంగాణ-అర్వపల్లి

మహిళల హక్కుల కోసం, విద్యకోసం సావిత్రి బాయిఫూలే తన జీవితాన్ని అంకితం చేశారని ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సావిత్రిబాయిఫూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఈ మహేష్ ,నర్సింహారాజు, సంతోష, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అదేవిధంగా మండలపరిధిలోని పర్సాయపల్లిలో పూలే వర్ధంతి నిర్వహించారు.ఆమె చిత్రపటానికి సర్పంచ్ పుప్పాల శేఖర్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాచకొండ గీత సురేష్, కార్యదర్శి కృష్ణవేణి, ఉపసర్పంచ్ ధనుంజయ, వార్డుసభ్యులు బానోత్ సైదులు, జంపాల సుగుణమ్మ, ఆశావర్కర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మహిళల సమస్యలకు పరిష్కార మార్గం చూపి,వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, మాజీ వైస్‌ఎంపీపీ దొంగరి శ్రీనివాస్,దేవాలయ కమిటీ చైర్మెన్ ముత్యాల వెంకన్నపులుసు వెంకటనారాయణ, పూసపల్లి శ్రీనివాస్, చెరుకుపరమేష్, బత్తుల జలంధర్, మల్లెపాక వెంకన్న, తడకమళ్ళ రవికుమార్, వెంకన్న, వంశీ పాల్గొన్నారు.

సూర్యాపేటకలెక్టరేట్: భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 126 వవర్ధంతి కార్యక్రమం శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ,ప్రముఖ మహిళా న్యాయవాది బీసీ మహిళా



నేరేడుచర్లలో...

నాయకురాలు ఊర గాయత్రి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు భూపతి నారాయణగౌడ్, జిల్లా కోశాధికారి మారపాక వెంకన్న అడ్వకేట్, ఉపాధ్యక్షులు కందాల భాస్కర్, అక్కినపల్లి జానయ్య, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, మట్ట రమేష్ యాదవ్, దాసరి వెంకన్న యాదవ్ దూలం నగేష్, యలగందుల సుదర్శన్, తన్నీరు వాసుదేవ్, కీర్తి వెంకటేశ్వర్లు, మంతపురం వెంకటేశ్వర్లు, బైరు విజయకృష్ణ మోదాల విజయ్, జక్కుల రామచందర్ యాదవ్, గంగాధర జానకి రాములు, కత్తి వెంకన్న, కేతన్ వెంకటేశ్వర్, పగిళ్ల వెంకన్న పాల్గొన్నారు.

అదేవిధంగా యావత్ భారత దేశ మహిళలోకానికి మహాత్మ సావిత్రిబాయిఫూలే స్ఫూర్తిదాయకమని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్లే అన్నారు. సావిత్రిబాయిఫూలే 126వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో స్థానిక బీసీ భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు హజారి రంగయ్య, పల్స మల్సూర్, కొండ ఉపేందర్, మహమ్మద్ హభిబుద్దిన్, మహమ్మద్ షరీఫ్, అన్నపర్తి పద్మ, సారగండ్ల వెంకటమ్మ కాసా అనసూయ కోడూరి నిర్మల న్యాయవాదులు పెండెం వాణి, వసంత ఉషారాణి, వరికుప్పలరమణ, గోగులసైదమ్మ, జగంలక్ష్మి, సారగండ్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలకేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిఫూలే 126వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ నగేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ధూళిపాల ధనుంజయనాయుడు, బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్, కేవీపీఎస్ మండలకార్యదర్శి దొరేపల్లివెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షులు గుర్రం ఏసు, ప్రజాసంఘాల నాయకులు కుంకు తిరుపతయ్య,సీహెచ్. శ్రీనివాస్, బీఎస్పీ నాయకులు కర్రీ



తుంగతుర్తిలో...

సతీష్‌రెడ్డి,నాగరాజు, మచ్చ గురుమూర్తి పాల్గొన్నారు.ఔ

తిరుమలగిరి : మున్సిపాలిటీకేంద్రంలోని సావిత్రి బాయిపూలే వర్ధంతి కార్యక్రమాన్ని పూలేఅధ్యయన వేదిక, బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పూలే విగ్రహం ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరురాంప్రభు, ఎంఎస్‌పీ ఉమ్మడిజిల్లా అధ్యక్షులు కందుకూరు సోమయ్య,ఫత్తేపురం యాదగిరి, గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్కాపురి శ్రీకాంత్‌గౌడ్, కృష్ణమూర్తి,కాసాని శ్యామ్‌యాదవ్,ఎల్సోజ్ చంటిచారి, తాళ్లపల్లిలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని వినతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాలిటీపరిధిలోని సర్వేనెంబర్లు 243,244,250,253,358, 479 లలో ఉన్న 20 ఎకరాల ప్రభుత్వభూమిని అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇప్పించాలని శుక్రవారం నేరేడుచర్లలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, దళిత వాడలలో నివసించే దళితులు, అగ్రవర్ణపేదలు, రోజువారి కూలీలు, సంఘటిత కార్మికులము అయిన మాకు సొంతిండ్లు లేక జీవనాన్ని కొనసాగిస్తున్నామన్నారు.స్థలం కొనే స్థోమత లేదన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూము లను వెలికి తీసి ఆ భూములను బలహీన వర్గాలను



చెందిన తమకు పంచాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పేదల సంఘం తరపున వాసా పల్లయ్య, మీరాంబ, రంగయ్య, లక్ష్మీ,వాస కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసులు దాడి

చివ్వెంల : మున్సిపాలిటీ పరిధిలోని కోమటికుంట శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు.ఎస్ఐ విష్ణు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి పేకాట స్థావరంపై దాడి చేసి 8 మంది వ్యక్తులనూ, ఆరు మొబైల్‌ఫోన్స్,రూ.59వేలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకున్నారు.



ఆయిల్‌ఫామ్ సాగుతో అధికలాభాలు

నవతెలంగాణ-అర్వపల్లి

ఆయిల్‌ఫామ్ సాగు చేయడం వల్ల రైతులు అధికలాభాలను పొందొచ్చని ఉద్యానవన శాఖఅధికారిణి వి.స్రవంతి అన్నారు. మండలంలోని కొమ్మాల గ్రామంలో ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం డ్రిప్‌కు, ఎరువులకు,అంతరపంటలకు రాయితీలు అందజేస్తుందన్నారు.ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, బీసీ, సన్న,చిన్నకారు రైతులకు 90శాతం, ఇతర కేటగిరీల రైతులకు 80రాయితీ కల్పిస్తుందన్నారు.ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సత్యం, పతంజలి కోఆర్డినేటర్ ముత్యంరాజు, మండలరైతు కోఆర్డినేటర్ రాము, వెంకట్‌రెడ్డి, శ్రీను, సోమిరెడ్డి, ధర్మాజీ, రైతులు పాల్గొన్నారు.

బీసీ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

బీసీ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టేంతవరకు బీసీలంతా రాజకీయాలకతీతంగా పోరాటం చేయాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు.ఖమ్మం జిల్లా సత్తుపల్లి బీసీగర్జన సభకు వెళుతూ మధ్యమార్గంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వీరబోయిన లింగయ్యాయాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 7స్టార్ హోటల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడారు.బీసీలు రాజకీయంగా ఎదగాలని, రాజ్యాధికారం సాధించాలన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీలు ఓట్లు వేసే యంత్రాలుగానే ఉంటున్నారని ,బీసీలను రాజకీయ పార్టీలు నాయకులు అలానే వాడుకుంటున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా బీసీలు చైతన్యం కావాలన్నారు.బీసీలకు చట్టసభలలో 56శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ల విషయంలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు.అంతిమంగా బీసీ లు రాజ్యాధికారంలో భాగం అయినప్పుడు మాత్రమే బీసీల సమస్యలు పరిస్కారం అవుతాయి కాబట్టి సమాజంలో మనం ఎంతో మనకు అంత వాటా అన్ని రంగాలలో దక్కాలంటే బీసీలు చైతన్యం కావాలని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఏప్రిల్ 3న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రసత్యనారాయణ, శ్రీకృష్ణయాదవ్,ట్రస్టు చైర్మెన్ పూర రామ్మూర్తియాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్క వెంకట్‌యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లాల్ కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పచ్చి పాల రామ కృష్ణ, గాలి శ్రీనివస్ నాయుడు, కిషోర్ గౌడ్, శ్రీనివాస్,భారీ అశోక్, తగుళ్ల జనార్దన్‌యాదవ్, కోల కర్ణాకర్,ఉప్పుల అశోక్, సుధాకర్‌గౌడ్, గాలి వికాస్, బయ్య రాజేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం, వారోత్సవాల్లో భాగంగా రాజకీయంగా,ఆర్థికంగా ఉన్నవారికి, ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతున్న మహిళలనే గుర్తించి సన్మానించడం ఎంతవరకు సమంజసమని తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి ఆరోపించారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 60 శాతం మందికి పైగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ, భావిభారత సమాజ నిర్మాణం కోసం చాలీచాలని జీతాలతో నిరంతరం పాటుపడుతున్న ప్రైవేటు మహిళా ఉపాధ్యాయురాలులు మహిళలు కాదా? వారికి సన్మానమేదని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు ప్రయివేట్ ఉపాధ్యాయులను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు తప్ప,కనీస గౌరవం ఇవ్వడం లేదన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ప్రయివేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పిన నాయకులు అవసరం తీరగానే మొహం చాటేశారని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రయివేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు.నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు.



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

గ్రంథలయాలు విజ్ఞాన భాండాగారాలని,వాటి అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ అన్నారు.మండల కేంద్రంలోని గ్రంథాలయానికి శుక్రవారం శారదా నిధి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5వేలు విలువచేసే పుస్తకాలను గ్రంథాలయచైర్మెన్‌కు ట్రస్టు అధ్యక్షులు అక్కెనపల్లి శ్రీనివాస్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారదా నిధి ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు.గ్రంథాలయానికి పుస్తకాలు అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో శారదానిధి ట్రస్ట్ సభ్యులు రెడ్డబోయిననాగరాజు, గాజుల నాగరాజు, బాలె కమలాకర్,గ్రంథాలయ డైరెక్టర్లు షేక్‌వహీద్, ఉప్పుల నాగమల్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



జోరుగా హాత్ సే హాత్ జోడోయాత్ర

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని రెడ్లకుంట, కాపుగాల్లు గ్రామలలో జోరుగా హాత్‌సే హాత్ జోడో యాత్ర కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాయన్నారు.పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు హామీ నెరవేరలేదన్నారు.కేజీ టు పీజీ ఉచిత విద్య అని చెప్పి మాట తప్పారన్నారు.రాష్ట్రంలో పుట్టిన ప్రతిబిడ్డపై రూ.1.52 లక్షల అప్పు భారం పడిందన్నారు. అనంతరం కరపత్రంవిడుదల చేశారు.ఇంటింటికీ కరపత్రాన్ని అంటించి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రేవూరి వెంకటాచారి, గంగవరపు లక్ష్మణరావు ,కనగాల నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, మాధవరావు, రామారావు, శ్రీనివాసరావు, కే.నాగయ్య, వీరయ్య, రామారావు, నాగరాజు, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు చదువులో రాణించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంగ్రెస్ నాయకులు అన్నపర్తి జ్ఞానసుందర్ అన్నారు.మండలంలోని కాసర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్షాప్యాడ్స్,పాఠశాల లైబ్రరీ కోసం భారత రాజ్యాంగం తెలంగాణ రైతు భూమి హక్కులు,చట్టాన్ని బహూకరించారు.విద్యార్థులు బాగా చదివి గొప్ప పేరు తెచ్చుకోవాలని కలెక్టర్, ఎస్పీలు తయారు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,రావు, నాయకులు చెరుకు విజయకుమార్, గైగుల్ల సతీష్‌యాదవ్, వేముల ఉపేందర్ పాల్గొన్నారు.



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువయ్య అన్నారు.శుక్రవారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మాట్లాడారు.ఈ మేరకు దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందన్నారు.నేటి పోటీ ప్రపంచంలో విద్య తప్పనిసరి అని, ప్రతి ఒక్కరూ ఒక ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బింగి లక్ష్మయ్య, దేవేందర్, సోమయ్య, రియాజ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



బాలఉగ్రలక్ష్మీనర్సింహా స్వామి దేవాలయపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో దూళ్లగుట్ట వైకుంఠ బాలఉగ్రలక్ష్మీనారసింహస్వామి వారి నూతన దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ తన సతీమణి ఇందిరాతో కలిసి శుక్రవారం నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ మహిమాన్విత క్షేత్రంగా వర్ధిల్లుతున్న బాలఉగ్రనర్సింహాస్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ నలజాల జగన్నాథం, జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, ఎర్రవరం సొసైటీ చైర్మెన్ నల్లజాల శ్రీనివాసరావు, సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, మండల కోఆప్షన్ సభ్యులు ఉద్దండు, బీఆర్ఎస్ నాయకులు గంట సత్యనారాయణ, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఎడ్ల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు వేమూరి వరదారావు, నాగేంద్రర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బంటు సత్యనారాయణ, భానుచందర్, పెండెం శీను, మండది శ్రీను, ఆర్ఎస్ నాయకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, దాతలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలు తీరు అద్భుతం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాకు జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలనకై వచ్చిన యూనియన్ సర్వీస్‌కు చెందిన ఐఎస్ఎస్, ఐఈఎస్ 25 మంది బృంద సభ్యులు జిల్లాలో ముగింపు పర్యటన సంధర్బంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోహన్‌రావుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అద్భుతమైన ప్రగతి కనబడు తుందన్నారు.ప్రభుత్వం రైతుబంధు, దళిత బంధు, పల్లె ప్రకృతివనాలు, బృహత్ వనాలు, మనవూరు మనబడి, రైతు వేదికలు, కేసీఆర్ కిట్స్ వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.బృంద సభ్యులు పర్యటన అనుభవాలు తెలియజేస్తూ జిల్లాలో ప్రభుత్వ పథకాలు అద్భుతంగా ఉన్నాయన్నారు.గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి ఒక మైలురాయిగా నిలుస్తోందన్నారు. రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పంటల సాగు విధానంపై రైతువేదికల ద్వారా అవగాహన కల్పిస్తున్న సేవలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో స్వయం సహాయక సంఘాల పని తీరు, ఉపాధి హామీ పనులు, నర్సరీల నిర్వహణ, పల్లె ప్రకృతి వనాలు, రైతుబంధు, దళితబంధు అమలు, కంటి వెలుగు కార్యక్రమం అమలు ద్వారా ఎంతో అనుభూతిని పొందామని బృంద సభ్యులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు.జిల్లాలో తుంగతుర్తి దేవునిగుట్టతండా, కోదాడ, ఎర్రవరం, తిరుమలగిరి, బండ్లపల్లి, మోతె, కూడలి, నేరేడుచర్లలో బృంద సభ్యులు పర్యటించారు.అనంతరం బృంద సభ్యులకు మెమోంటోలు అందజేసి సత్కరించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ సురేష్, డీపీఓ యాదయ్య,ఐసీడీఎస్ పీడీ జ్యోతిపద్మ, డీఏఓ రామారావునాయక్, సీపీఓ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులపై కక్షపూరిత చర్యలు మానుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

గిరిజనులపై కక్షపూరిత చర్యలు మంత్రి జగదీశ్‌రెడ్డి మానుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.మండలంలో 22వ రోజు హాత్ సే హాత్ జోడో మహా పాదయాత్ర శుక్రవారం వట్టిఖమ్మంపహాడ్ గ్రామం నుండి మొదలై పాచ్యనాయక్‌తండా, బాద్య తండా మీదుగా పొలిమేర సూర్యతండాకు చేరుకుంది.యాత్రలో భాగంగా తండాల్లోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజల సమస్యలు వింటూ నేనున్నానని భరోసా ఇస్తూ జనసందోహంతో పాదయాత్ర కొనసాగుతుంది.అనంతరం వివిధ పార్టీల నుంచి పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం రమేష్‌రెడ్డి మాట్లాడుతూ గిరి జనులపై కక్షపూరిత చర్యలు మంత్రి జగదీశ్‌రెడ్డి మానుకోవాలని హెచ్చరి ంచారు. నియోజక వర్గంలో మాజీ కౌన్సిలర్ కుమారుడు ధరావత్ నిఖిల్ దారుణహత్యకు గురైతే నేటి వరకు ఆ కేసును ఛేదించలేదు కదా.. సీఐడీకి అప్పజెప్పి జిల్లా పోలీసు యంత్రాంగం చేతులు దులుపు కుందని తెలిపారు.అదేగాక రాష్ట్ర ప్రభుత్వం వరంగల్‌లో మెడికో విద్యార్థి ప్రీతినాయక్ వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకుని చనిపోతే నేటి వరకు తూతూ మంత్రంగా కేసులు చేసి చేతులు దులుపుకోవడం ఎంత దారుణమో గిరిజన ప్రజలు ఆలోచించాలన్నారు. పేద గిరిజన కుటుం బాలకు సైతం నేటి వరకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇండ్లు కానీ ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు కూడా ఇప్పించలేదన్నారు.కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు.రమేష్‌రెడ్డికి టికెట్ వస్తే నేను ఎలాగో గెలవనని గ్రహించిన మంత్రి ఒక్కో నాయకునికి రూ.కోట్లు ఇచ్చి పార్టీలో చేర్చుకుంటున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల సొమ్ముతో కులుకుతున్న నాయకులను తరమాల్సిన రోజులు ప్రారంభమయ్యాయని..ఇక ముందున్నవన్నీ మన రోజులే ప్రజలారా భయాందోళనకు గురికాకుండా తనపై విశ్వాసం ఉంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో గోదాల రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకన్ననాయక్, కౌన్సిలర్ షఫీఉల్లా, వెలుగువెంకన్న, నామాప్రవీణ్,వల్దాస్ దేవేందర్, ఎల్క నర్సిరెడ్డి, కొండ వెంకన్న, శివ, లింగ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సీనియర్ నాయకునికి నివాళులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ ఏపీ రాష్ట్ర పీసీసీ సహాయ కార్యదర్శి రేపాక రమేష్ రెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పలు పార్టీల నాయకులు, ఆయన అనుచరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రేపాక సందీప్ రెడ్డి, ఉమ్మడి జిల్లా గొర్రె కాపరులు జిల్లా డైరెక్టర్ దేశ బోయిన సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నరసింహ గౌడ్, దేశబోయిన నరసింహ, మాజీ ఎంపీటీసీ గాడి పెల్లి యాదయ్య పంతంగి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళలకు సన్మానం

నవతెలంగాణ-రాజాపేట

నమిలజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినత్సవం సందర్భంగా ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి నేమిల గ్రామ సర్పంచ్ మేకల మమతా రమేష్, వార్డు సభ్యులు బొమ్మగాని రేణుక, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు ఇంద్రపాల పుష్ప, పాఠశాల స్వీపర్ సత్తమ్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో, నేమిల ఎంపిటిసి రాజిరెడ్డి నేమిల గ్రామ పంచాయతీ సెక్రెటరీ కమటం సంపత్, పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ పిడిషెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయులు ప్రసూన కుమారి, బగ్గారెడ్డి, హసనొద్దీన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

షీల్డ్స్ అందజేత

నవతెలంగాణ-ఆలేరు రూరల్

ఆర్‌పీఆర్‌పీ హాస్టల్లో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో మొదటి బహుమతి కుందనపల్లి కీర్తన, రెండవ బహుమతి ఎలగందుల శ్రావణి, మూడవ బహుమతి మానస లకు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్ శుక్రవారం బహుమతులతో పాటు షీల్డ్స్ అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కందుల నాగరాజు, హాస్టల్ వార్డెన్ సునీత విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని పల్లె దావకాన డాక్టర్ సుప్రియ అన్నారు. శుక్రవారం మండలంలోని కొల్లూరు గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జయమ్మ,విజయ ,ఆశ వర్కర్లు సువర్ణ, కోమల, లక్ష్మి సిబ్బంది కళ్యాణి, మధు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరి

సామాజిక కార్యకర్త, రచయిత్రి సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ హోటల్లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు ,దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, ఐటుకల దేవేందర్, పిట్టల బాలరాజు,సురుపంగ శివలింగం, వడ్డేపల్లి దాస్,పాండరి పాల్గొన్నారు.

రాయల సుభాష్ చంద్రబోస్ నేటి తరానికి ఆదర్శం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు రాయల సుభాష్ చంద్రబోస్ జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ కార్యాలయం ఆవరణలో రాయల సుభాష్ చంద్రబోస్ ఏడో వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బెజాడి కుమార్, ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర బోయిన రాజయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, వంగాల నర్సింహారెడ్డి, కర్రె స్వామి, గుజ్జపాండు, దార యాదగిరి,శికిలం వెంకటేష్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయాలని వినతి

నవతెలంగాణ -రాజాపేట

పెండింగ్‌లో ఉన్న రైతుల రుణాలను ఏకకాలంలో రుణమాఫీ చేయాలని కోరుతూ బీజేపీకిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు మేడబోయిన శివరాములు చిగుళ్ల బీరప్ప, సీనియర్ నాయకులు డి సత్యనారాయణ, ఊట్కూర్ అశోక్ గౌడ్, బాల్రెడ్డి నాగరాజు, నర్సింగరావు, శంకర్, కాసోజు సంపత్, మల్లేష్ ,లక్ష్మయ్య ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వయంభు శ్రీశ్రీశ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనర్సింహాస్వామి వారి చరిత్ర

● నేడు స్వామి వారి కల్యాణం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని నమాత్‌పల్లి గ్రామం, యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రంలో వేల సంవత్సరాల క్రితం స్వయంభువుగా వెలసిన శ్రీ శ్రీ సుదర్శన లక్ష్మి నారసింహుడు కొండపైన గుహలో శంకు చక్ర నామాలతో సర్వాకారములో సిరియాల సింహం వలె వెలసినాడు ఈ స్వామి వారిని అంబరీష్యుడు అనే మహాముని దేశ సంచారం చేస్తూ ఈ గుహ లో తపస్సు చేసుకొనుటకు మంచిగా అనువుగా ఉందని నచ్చి తపస్సు చేసుకొనుచుండగా రాక్షసులు తన తపస్సును భంగం చేస్తుండగా నరసింహుడి భక్తుడైన అంబరీష్యుడు స్వామి వారిని వేడుకొనగా స్వామి వారు ప్రత్యక్షమై తన సుదర్శన చక్రాన్ని వదిలి రాక్షసులను సంహరించి అంబరీష్యుని రక్షణకోసం ఇక్కడే నిలిచినాడు అని పూర్వీకులు చెబుతుంటారు.

పూర్ణగిరి ఆలయ చరిత్ర

స్వామివారిని సర్దార్ సర్వాయిపాపన్న గోల్కొండ కోటకు వెళుతున్నపుడు దారిలో ఈ స్వామి వారిని



దర్శనం చేసుకుని వెళ్లేవాడంట ఇప్పటికీ ఈ గుట్ట పక్కన ఉన్న రమణానంద ఆశ్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న తలదాచుకునే ఒక పెద్ద బండరాయి గుండు ఉంటుంది దానిపైనే సర్దార్ సర్వాయి పాపన్న తన సేనలతో ఇక్కడకు వచ్చి గుండు పైన పడుకునేవారు అని పెద్దలు చెబుతుంటారు. ఆలయ చరిత్ర 2016 జనవరి నెలలో బత్తిని రాములు గౌడ్ వెలుగులోకి తీసుకొచ్చారు.

దాతల సహకారంతో గుడి నిర్మాణం....

2016 సంవత్సరం నుంచి ఇప్పటివరకు గ్రామస్తులు పెద్దలు దాతల సహకారంతో అంచలంచలుగా గుడిని నిర్మించుకొని ప్రజలకు మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసినారు . ఈ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి స్వామి వారు మన తెలుగు రెండు రాష్ట్రాల్లో ఎక్కడా లేదు చెన్నైలో మాత్రమే ఉన్నది అని జీయర్లు పండితులు చెబుతున్నారు. ఈ కొండ పైన వేలాది వనమూలికలు ఉన్నాయని ఈ కొండ పైన పది నిమిషాలు కూర్చుంటే వనమూలికల గాలి వీచ్చిన ఎన్నో దీర్ఘ రోగాలు నయం అవుతాయని చెబుతుంటారు. స్వామి వారి కొండ కింద ఉన్న కోనేరులో ఇప్పటికీ స్వామి వారి దివ్య సర్పం ప్రతిస్వాది నక్షత్రానికి కోనేరులోకి వచ్చి దర్శనమిస్తుంది. స్వామివారి దేవాలయంలో ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి వారికి శంకు చక్ర నామాలు కలిగి ఉంటాడు ఈ స్వామివారి దర్శనానికి చుట్టుపక్క గ్రామస్తుల కాకుండా తెలంగాణ , ఆంధ్ర రాష్ట్రం నుంచి కూడా వచ్చి దర్శించుకుంటారు. ఈ దేవాలయం భువనగిరికి 12 కిలోమీటర్ల దూరంలో చిట్యాల భువనగిరికి మధ్యలో నందనం నుండి కానీ నాగిరెడ్డిపల్లి నుండి కానీ రావాలి. రమణానంద ఆశ్రమం పక్కనే ఉంటుంది.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రామచంద్రారెడ్డి

నవతెలంగాణ- ఆలేరు టౌన్

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గోరంతల రామచంద్రారెడ్డి అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని బహదూర్ పేట వద్ద శుక్రవారం గోరంతల రామచంద్రారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోరంతల రామచంద్ర రెడ్డి కుమారులు, గోరంతల వెంక రెడ్డి,గోరంతల విద్యాసాగర్‌రెడ్డి , చౌడబోయిన కనకయ్య, పల్లె బుచ్చయ్య, మాటూరు జానమ్మ ,జట్ట బిక్షపతి , చౌడబోయిన పరశురాములు , గొట్టిపాముల శ్రీనివాసరాజు ,ఆలేటి పూలమ్మ ,జాంగీర్ బి , తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్: మండలంలోని మంతపురిలో గోరంతల రామచంద్రారెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య , గోరింతల వెంకటరెడ్డి, విద్యాసాగర్ రెడ్డి ,నాయకులు బుచ్చయ్య ,జానమ్మ ,బిక్షపతి, పరశురాములు, శ్రీనివాస్ ,రాజు,పూలమ్మ ,జాంగిర్, లక్ష్మి, నీలమ్మ, శ్రీనివాస్,బిక్షపతి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురంలో ఇటీవల బల్ల బిక్షపతి భార్య అనారోగ్యంతో మృతి చెందడం చెందింది.కుటుంబానికి శుక్రవారంకిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ రూ..5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్ల యదేష్, చల్లురు పోచయ్య,గోలి ఉదయ్, సామల పరమేష్,గంగశివ,భోగమురళి,బల్లసుదర్శన్,బల్ల దేవదాస్, పాల్గొన్నారు.

స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-రాజాపేట

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజపేటలో శుక్రవారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలుగా కుమారి గాడిపల్లి ఐశ్వర్య, విద్యాశాఖ మంత్రిగా మూడవత్ పావని, ఎమ్మెల్యేగా అశోక్, కలెక్టర్గా చింతం ప్రియ, డీఈవో గొల్లెన ఇందు, జెడ్పీటీసీగా బొందుగుల అర్చన, ఎంపీటీసీగా ఇంజ కావ్య, ఎంఈఓ గా ఎండి ఆఫ్రిన్, సర్పంచ్ గా దుబ్బాసి జస్వంత్, అదేవిధంగా సుమారు 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమో ంటోలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానో పాధ్యాయులు మహేం దర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భువనగిరి: స్థానిక గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల-2 లో శుక్రవారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి వడిచెర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ గారు కౌన్సిలర్ పంగరెక్క స్వామి గారు సిఆర్పిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవుల వినోద్ విద్యార్థులందరికీ ఆవుల వినోద్ బహుమతి ప్రదానోత్సవం చేశారు. అనంతరం దివిస్ కంపెనీ వారు సప్లై చేసిన వాటర్ బాటిల్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు.

15నుండి ఇంటర్ పరీక్షలు

● హాజరుకానున్న 13309 విద్యార్థులు

● 31 పరీక్షా కేంద్రాలు

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 15 నుండి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. జిల్లాలో 31 పరీక్ష కేంద్రాల ద్వారా మొదటి సం విద్యార్థులు6205,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 7103 మొత్తం 13,309 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు . ఇందుకోసం 11 ప్రశ్నా పత్రాల స్టోరేజ్ పాయింట్స్ , ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీం, ఒకటి జిల్లా ఎగ్జిమినేషన్ కమిటీ టీమ్, 2 కస్టోడియన్ టీములు, 2 సిట్టింగ్ స్క్వాడ్స్ పరీక్ష నిర్వహణను పరిశీలిస్తారు. పరీక్షా కేంద్రాలలో మంచినీటి, టాయిలెట్స్, ఫాన్స్ వసతి కల్పిస్తారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా , అలాగే సెల్ఫ్ సెంటర్స్ పై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్‌కు అనుమతి లేదు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను విధించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. పరీక్షా కేంద్రాల వద్ద సమీపంలో గాని జిరాక్స్ కేంద్రాలను మూసివేసే విధంగా ఏర్పాటు చేశారు.

సమయపాలన పాటించాలి

డీఐఈఓ రోహిణ

ఇంటర్ విద్యార్థులు తప్పక సమయపాలన పాటించాలి. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు.

కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామ పంచాయతీ కమాన్ వద్ద శుక్రవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు , స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటాలకు గ్రామ మహిళల ఆధ్వర్యంలో బ్యాంక్ రుణాలు తీసుకున్న పొదుపు సంఘాలకు వడ్డీ మాఫీ చేస్తున్న సందర్భంగా పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాల నిర్మల వెంకట స్వామి యాదవ్, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , ఉపసర్పంచ్ నీలా పోశెట్టి , టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , బీఆర్ఎస్ మండల ఉపాధ్యాయుడు చుక్కల శంకర్ యాదవ్ , గ్రామ శాఖ అధ్యక్షుడు శెట్టి శ్రీకాంత్ యాదవ్ , గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ , పాలకవర్గం సభ్యులు పబ్బాల రమేష్ , చుక్కల కమలమ్మ , శెట్టి సంతోష , కోట పోచయ్య , కోట స్వామి దాస్ , శెట్టి గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

మండలంలోని తాజ్‌పూర్ గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలు శుక్రవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, వార్డు సభ్యులు బాలమని, సందీప్,రాంపల్లి మమత, మహిళా అధ్యక్షురాలు రాంపల్లి రమాదేవి,మహిళా సంఘం అధ్యక్షురాలు గంజి కవిత , పాల్గొన్నారు.

అదేవిధంగా నాగిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరాలలో బ్యాంకు రుణాలు తీసుకున్న మహిళ పొదుపు సంఘాల రుణా వడ్డీ మాఫీ చేస్తున్న శుభ సందర్భంగా సీఎం కేసీఆర్,





ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే వర్ధంతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ విద్యుత్‌శాఖ డివిజనల్ ఆఫీసు ఆవరణలో సావిత్రీబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు, ఉద్యోగులు శుక్రవారం పూలమాలలువేసి నివాళులర్పించారు. విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, డివిజనల్ ఇంజనీర్ అయితబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు జ్యోతికుమార్,


మిర్యాలగూడ

బీసం దాసయ్య, ఎల్‌వీ.సత్యనారాయణ, పాలడుగు వెంకటేశం, హడావత్ బాలు, ఎం.నిఖిత, ఉదయ్ కుమార్, ఉద్యోగులు కోట జాన్, బచ్చు రామ్ చందర్, హరికిషన్, కృష్ణారెడ్డి, పాండురంగ, బాబురావు, క్రాంతి కుమారి, శివరామకృష్ణ, తోట వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నాగమణి, పి వెంకటేశ్వర్లు సురేష్, భాస్కర్, నరసింహ, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఆ సంఘం డివిజన్ కార్యాలయంలో పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బాబురావు, నాయకులు పాల్గొన్నారు.

నల్లగొండ : సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ డిమాండ్ చేశారు. దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి సావిత్రిభాయి పూలే 127 వ వర్ధంతిని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యకమంలో బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కల మల్లేష్‌యాదవ్, ఉపాధ్యక్షుడు కార్యంగ నరేష్‌గౌడ్, మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు మండల యాదగిరియాదవ్, విద్యార సంఘం జిల్లా నాయకులు కొంపల్లి రామన్నగౌడ్, అయితగోని రమేష్ గౌడ్, మహేశ్వరి, సంధ్య, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : అణగారిన వర్గాల చదువుల కోసం సావిత్రిబాయి పూలే అహర్నిశలు కృషి చేశారని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య అన్నారు. చిట్యాల పట్టణంలో గల స్థానిక మేకల లింగయ్య భవన్లో మహిళా సంఘం, వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో


నార్కట్‌పల్లి

సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే అనిత, శ్రీదేవి, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు నరసింహ, అర్జున్, శేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాలకు అంకితం చేశారని బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు రామావతు రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం చిత్రపటం పూలమాలసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై రాజారావు, మహిళా కన్వీనర్ కొండ లలిత ,పట్టణ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, శ్రీకాంత్ , మంగు నాయక్ ,జవహర్లాల్, అంజి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : మహిళలందరికీ సావిత్రీబాయి పూలే జీవితం ఒక ఆదర్శమని అర్సీఓ.హెచ్ అరుణ కుమారి అన్నారు. శుక్రవారం నిడమనూరు గురుకుల పాఠశాలలో జరిగిన సావిత్రి బాయి పులే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించి పాటశాలలో విద్యార్థులకు నూతన్ దుస్తులను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ ఎం.అరుణ కుమారి, పేరెంట్ కమిటి సభ్యులు రేవూరి దశరద, కొండ క్రిష్ణ, యాదయ్యా, పీర్ల శంకర్ ఉపాద్యాయులు దేవిక, శివరంజని, రజిత, పావని తదితులున్నారు.

నార్కట్‌పల్లి : మహిళలకు విద్య ఆవశ్యకతను గుర్తించి మహిళల కోసం ఉపాధ్యాయురాలుగా తొలి అడుగు వేసిన మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే అని ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్దిలేటి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మధు పేర్కొన్నారు. శుక్రవారం చదువు తల్లి సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతిని భారత విద్యార్థి ఫెడరేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ నాయకులు డేగ మల్లేశం, హరిదాస్, కళ్యాణ్, వినీత్, దేవేందర్, రవీందర్, అనుష , నికిత, సంధ్య, పావని, అనిత, రవళి, రోజా, శిరీష, విజయలక్ష్మి, తిరుపతి, యువరాజ్, రాజన్న, సందీప్ , రవీందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారులకు రూ.5లక్షల రుణాలివ్వాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రజక వృత్తిదారులకు రూ.ఐదు లక్షల రుణాలివ్వాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం చిట్యాల పట్టణం ప్రజా సంఘాల కార్యాలయంలో ఐతరాజు నరసింహా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం నల్లగొండ జిల్లా రజకవృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మార్చి 15వ తేదిన రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికై నిర్వహించే నల్లగొండ జిల్లా సదస్సు కరపత్ర విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో రెండు లక్షల కుటుంబాలు రజకవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, వృత్తి పనిలో సరైన గిట్టుబాటు జరగక పేదరికతో ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడ్డ రజకవృత్తిదారులను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక పథకం ద్వారా ఒక్కరికి రూ.5లక్షలతో రుణాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకు పెద్దలు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోరజకుల ఉచిత విద్యుత్తు పథకం సక్రమంగా అమలు చేయకుండా విద్యుత్ అధికారులు అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నారని, వెంటనే అధిక బిల్లులు వసూలు చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్, నలపరాజు శేఖర్, ఐతారాజు నర్సింహ, కే.అనిత, శ్రీదేవి, ఐతరాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి వాము దగ్ధం

నవతెలంగాణ-మునుగోడు

ప్రమాదవశాత్తు గడ్డి వాము దగ్ధమై రైతుకు రెండు లక్షల ఆస్తి నష్టం కలిగిన సంఘటన శుక్రవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు కర్నాటి శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం తమ వ్యవసాయ బావి వద్ద పశువుల కోసం వేసిన నాలుగెకరాల గడ్డివాముతో పాటు పశువుల కొట్టంలో నిలువ చేసిన ఐదు కింటాల పత్తి, వ్యవసాయ పనిముట్లుతోపాటు పశువుల కొట్టం పూర్తిగా దగ్ధం అయ్యింది. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రెండు లక్షలపై చిలుకు ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ వల్లూరి పద్మ లింగయ్య, ఎంపీటీసీ మందుల లక్ష్మమ్మ బీరప్ప సంఘటన స్థలానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదవశాత్తుతో నష్టపోయిన కర్నాటి శ్రీరాములును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య

- ఎంఈఓ గురువారావు

నవతెలంగాణ-నాంపల్లి

ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని నాంపల్లి మండల విద్యాధికారి గురువారావు అన్నారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే పసునూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు తమ సొంత ఖర్చులతో పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ విద్యాసంస్థలలో చేరాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్.యుగేందర్, అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో మానసిక ఉల్లాసం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య

నవతెలంగాణ-కట్టంగూరు

క్రీడలతో మానసిక ఉల్లాసం, మెరుగైన స్నేహం ఏర్పడుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండేటి మల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఈదులూరు గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను కొండేటి మల్లయ్య ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, స్నేహభావంతో క్రీడలు టోర్నమెంటును నిర్వహించుకుని ఆటలో ప్రతిభ కనభరిచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సింహ్మా, నాయకులు మహేశ్వరినగేష్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ చెవుగోని సాయిలు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ముక్కామల శేఖర్, మేడి విజయ్,ఏనుగు సైదులు పులకరం శ్రీనివాస్, నిమ్మనగోటి వెంకన్న, మారబోయిన వెంకటనారాయణ, లక్ష్మయ్య, రవి, యాదగిరి, బాలకృష్ణ, శేఖర్, దాసరి సతీష్ ఉన్నారు.

సివిల్ సప్లై గోదాం వద్ద బోరింగ్ ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని సివిల్ సప్లై గోదాం వద్ద చేతిపంపును శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మెన్ డబ్బికార్ మల్లేష్ ప్రారంభించారు. మార్ఫైడ్ సివిల్ సప్లై గోదాం వద్ద సుమారు రెండు వందల మంది కార్మికులు పనిచేస్తుండగా నీటి వసతి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్మికులు ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి దృష్టికి తీసుకురాగా సొంత ఖర్చులతో బోరు వేయించడం జరిగింది. రోటరీ క్లబ్ సహకారంతో హ్యాండ్ పంపును ఏర్పాటు చేశారు. శుక్రవారం చేతి పంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా కార్మికుల నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సమస్య దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. తాగునీరు, ఇతర నీటి సౌకర్యం కల్పించినందుకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డికి కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రోటరీ క్లబ్ ప్రతినిధులు గౌరు దయాకర్, నల్ల వెంకన్న, కుక్కడపు రామ్మూర్తి, మెస్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సుదర్శన క్రియతో ప్రశాంతత, ఏకాగ్రత

- ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురు డాక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సుదర్శన క్రియతో ప్రశాంతత, ఏకాగ్రత లభిస్తుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురు డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అధ్యాపకులు, విద్యార్థులకు ధ్యానం, సుదర్శన క్రియ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ ప్రక్రియ వల్ల ప్రశాంతత, ఏకాగ్రత సాధ్యమవుతుందని విద్యార్థులకు వివరించారు. నిత్య సాధన ద్వారా ఒత్తిడి, నిస్పృహ, తదితర అవలక్షణాలను అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ సుధారాణి, ఏచూరి భాస్కర్, ఐబీసీ ఛానల్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్లగొండ ప్రతినిధి గుండగోని జయశంకర్, డాక్టర్ వై.ప్రశాంతి, డాక్టర్ రామచంద్రు, మచ్చేందర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

రెండు బైకులు ఒకదానికొకటి ఢీ కొని ఒకరూ మృతి చెందిన సంఘటన తిరుమలగిరిసాగర్ మండల కేంద్రంలోని శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ వద్ద గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన మిట్టపల్లి రాంబాబు(40)అతని సోదరుడు మిట్టపల్లి సుదర్శన్ లు గత రెండు సంవత్సరాలుగా డొక్కలబాయి తండలో కిరాణ షాపు నడుపుతున్నారు. రోజు మాదిరిగా షాప్ ముగించుకొని రాత్రి8గంటల సమయంలోతన అన్న సుదర్శన్ ను రాంబాబు బైక్ పై ఎక్కించుకొని డొక్కల బావి తండా నుండి అల్వాలకు బయలుదేరి వస్తున్న క్రమంలో మండల కేంద్రంలోని శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ వద్దకు రాగానే అడవి దేవులపల్లి మండలం మల్క చెర్ల గ్రామానికి చెందిన నెనావత్ అంజి నిర్లక్ష్యంగా అతివేగంతో రాంగ్ రూట్లలో వచ్చి పల్సర్ బైకుతో రాంబాబు బైకును ఢీ కొట్టడంతో రాంబాబు తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం అంబులెన్స్ లో తీసుకెలుతున్న క్రమంలో మార్గ మద్య లో మృతి చెందాడు మృతుని సోదరుడు సుదర్శన్ పిర్యాదు మెరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పెద్ద పంగ బాబు తెలిపారు.

పలివెల విద్యార్థికి ఎన్‌ఎంఎంఎస్‌లో జిల్లా స్థాయి ర్యాంకు

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న పలివెల గ్రామానికి చెందిన చెరుకు సాహితి ఎన్‌ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కామ్ మెరిట్ స్కాలర్షిప్) టెస్టులో 153 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెల ప్రధానోపాధ్యాయులు కూకుట్ల నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో వరుసగా గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతిభ పురస్కారాలను గెలుచుకోవడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని విద్యార్థులను అభినందించారు.

మాణిక్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం

నవతెలంగాణ-మర్రిగూడ

మహబూబ్ నగర్, రంగారెడ్డి హైదరాబాద్, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాల్ల వెంకటేశం అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండలంలోని కుదాబక్షపల్లి, దామెర భీమనపల్లి, మర్రిగూడ, నామాపురం, ఉన్నత పాఠశాలలో విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఉపాధ్యాయులంతా ఐక్యమత్యంతో మాణిక్‌రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. వరుస క్రమంలో 17 నంబర్‌పై ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, కాశిరెడ్డి కృష్ణారెడ్డి, నలపరాజు వెంకన్న, మర్రిగూడ మండల ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, చండూరు మండల ప్రధాన కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మేడి లింగమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి ఉప్పల్ రెడ్డి , ఎంపీడీవో లాజర్ , మండల వైద్యాధికారి కిరణ్ కుమార్, కంటి వెలుగు వైద్యాధికారి స్రవంతి, వైద్య సిబ్బంది శేఖర్, నర్సింహ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-దేవరకొండ

సంపూర్ణ అందత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మండలంలోని కమలాపురం గ్రామములో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారుపాకులు అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ రేపాని ఈద్దయ్య, ఎంపీడీవో శర్మ, జరుపుల సరియా, రవీందర్ రెడ్డి, లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, జైహింద్ రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, కోటేష్, సుదర్శన్, లాలూరెడ్డి, బిక్షమయ్య శ్రీను, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దేశ రాజధాని ఢిల్లీలో జనవరిలో నిర్వహిచిన గణతంత్ర దినోత్సవ పెరేడ్‌కు ఉమ్మడి నల్లగొండ జిల్లా 31 టీఎన్‌సీసీ బెటాలియన్ నుండి ఎన్నికై విజయవంతంగా గణతంత్ర పెరేడ్‌లో పాల్గొన్న ఎన్జీ కళాశాల విద్యార్థి కళ్యాణ్ శుక్రవారం ఎన్సీసీ గ్రూప్ సికింద్రాబాద్ నుండి వచ్చిన మెడల్‌ను 31 టీఎన్‌సీసీ నల్లగొండ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ లక్ష్మరెడ్డి నుండి అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్ విద్యార్థి కే.కళ్యాణ్‌ను అభినందించారు. ప్రస్తుతం కళ్యాణ్ నాగార్జున ప్రభుత్వ కళాశాలలో బీకాం (సీఏ) తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్ , వెంకటేశం, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్.సీతారాం రాథోడ్, డాక్టర్.సుబ్బారావు,కోటేశ్వరరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని దినాలను పెంచాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామీణ ఉపాధి హామీ పని దినాలను పెంచాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ సమావేశం పేరుపొంగు లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని విధానం అమలు చేస్తు తక్కువ రూపాయలు ఇస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల కోసం ఈ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చారని, కానీ కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఈ పథకాన్ని 200 రోజులకు పని దినాలు పెంచాలని కోరారు. ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండీ. సయ్యద్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగానాయక్, వ్యవసాయ కార్మిక నాయకులు వీ. సింహాద్రి, వలపట్ల వెంకన్న, చింతమల్ల రాములు, సుజాత, శాంతి, లావణ్య ఎస్. సైదమ్మ, గురువయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను సకాలంలో చెల్లించండి

● విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భార్గవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆస్తిపన్ను సకాలంలో చెల్లించాలని మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ కోరారు. శుక్రవారం తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐదు కోట్ల 27 లక్షల రూపాయలు వసూలు చేసినట్టు తెలిపారు. ఇంకా మూడు కోట్ల 69 లక్ష రూపాయలు వసూలు కావాల్సి ఉన్నాయని చెప్పారు. ఇప్పటివరకు సుమారు 13 కోట్ల మేర బకాయిలు ఉన్నాయని, మొత్తంగా 16 కోట్ల 69 లక్ష రూపాయలు ఆస్తిపన్ను రావాల్సి ఉందని చెప్పారు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు లక్షల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని చెల్లించాలని ఇప్పటికే ఆయా శాఖల ఉన్నతాధకారులకు తెలిపినట్టు తెలిపారు. లక్ష రూపాయలు పైచిలుకు బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేస్తున్నామని ఈ నెల చివరి నాటికి ఆస్తీ పన్ను చెల్లించాలని సూచించారు. లేనిపక్షంలో ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు బాధ్యతగా ఆస్తిపన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్, రెవెన్యూ అధికారి కళ్యాణి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



దేవాలయ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో శుక్రవారం ముత్యాలమ్మ దేవాలయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో ముత్యాలమ్మ గుడి చైర్మెన్‌గా కుంభం రామకృష్ణ గౌడ్‌ను ఉపాధ్యక్షులు గౌని శ్రీకాంత్‌ను, కార్యదర్శి మహేశ్వరం మల్లాచారిని, సంయుక్త కార్యదర్శి గాకుంభం శ్రీశైలం గౌడ్‌ను, కోశాధికారి పుల్లమల్ల రవిని కార్యవర్గ సభ్యులు గౌని శేఖర్, నాదిరి నరసింహ, నాదిరి జంగయ్య, ముద్దం శివ, వర్గాల శ్రీకాంత్,కుంభం మహేష్. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ ఎన్నిక సహకరించిన ఎమ్మెల్యేకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు.

పక్కా ప్రణాళికతోనే గ్రామాల అభివృద్ధి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



గ్రామాల అభివృద్ధి కోసం పారిశుద్ధ ప్రణాళిక ప్రణాళికతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్‌లు జీ.శంకర్‌బాబు, మోహినిద్దీన్ పేర్కొన్నారు. జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ నల్లగొండ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని ఏనుగుల దొర్రి గ్రామంలో గ్రామ పారిశుద్ధ్య ప్రణాళిక సిద్ధం చేసి సర్వే నిర్వహించారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది మహిళా సమాఖ్య సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో యాదగిరి గౌడ్, ఎంపీఓ, సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ మహేశ్వరం సతీష్, పంచాయతీ కార్యదర్శి గీతాంజలితో, వివిధ గ్రామాల కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లోనే నాణ్యమైన పౌష్టికాహారం

నవతెలంగాణ-నాగార్జున సాగర్

నందికొండ అంగన్వాడీ కేంద్రాలలోనే గర్భిణులు బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందింస్తున్నామని సూపర్ వైజర్ గౌసియాబేగం అన్నారు. శుక్రవారం నాగార్జున సాగర్ హిల్కాలనిలోని మొదటి అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు గుడ్లు, పాలు,బాలామృతం వంటి పోషక పదార్థాలను శుక్రవారం ఆమె అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రియాంక గర్భిణులు, బాలింతలు ఉన్నారు.

ప్రత్యేక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో వారం రోజులపాటు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో మహిళలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి తెలిపారు. మూడవరోజు కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని 42వ వార్డ్ ఆర్టీసీ కాలనీలో గల ఐఎంఏ భవన్‌లో శుక్రవారం మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులకు కంటి వెలుగు కార్యక్రమంతో పాటు ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చివరి రోజైనా 14వ తేదీన మహిళల సమస్యలపై పోలీసు, న్యాయవాదులు, వైద్యులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కార్యక్రమంలో మహిళలు పాల్గొని సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, ప్రసాద్, జేపీఓ ఖాదర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, మెక్మా టీఎంసీ శ్రీనివాస్, సీఓలు, ఆర్పీలు, మహిళా శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామానికి చెందిన అంతటి శివలింగం గౌడ్ ఇటీవల వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి గాయాలు కావడంతో ఈ సమాచారాన్ని అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కురేళ్ళ వేములయ్యగౌడ్ దృష్టికి తీసుకువెళ్లడంతో వారు సంబంధిత తాడి కార్పొరేషన్ చైర్మెన్ బుర్ర వెంకటేశం గౌడ్ ఐఏఎస్ అధికారితో మాట్లాడి వైద్య ఖర్చుల నిమిత్తం తాడి కార్పొరేషన్ ద్వారా పదిహేను వేల రూపాయల చెక్కును మంజూరు చేయించడం జరిగింది. మంజురైనా చెక్కును శుక్రవారం అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూరయ్య వేములయ్య గౌడ్ గుండ్రంపల్లి గ్రామానికి వచ్చి శివలింగంగౌడ్ ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండగిరి గౌడ్, వీరమల్ల కార్తీక్ గౌడ్, బందారం అనిల్ గౌడ్, నందగిరి ఆంజనేయులు గౌడ్, బొడిగె బక్క శెట్టి గౌడ్, మారగోని అంజయ్య, ఏలూరు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ హయంలోనే అభివృద్ధి

● ఇంటింటి తెలుగుదేశంలో ఐలయ్యయాదవ్

నవతెలంగాణ-చండూర్

తెలుగుదేశం పార్టీ హాయంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం చండూర్ మండల కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. చండూరు పట్టణంలో పార్టీ జెండా ఎగరవేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రధాన కూడల్లో ర్యాలీ నిర్వహించి ఇల్లు ఇల్లు తిరిగి తెలుగు మహిళలు బొట్టు పెట్టి తెలుగుదేశం పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతనే అన్ని వర్గాల పేధ ప్రజలకు న్యాయం చేసిందని, వృద్ధాప్య పెన్షన్ పక్కా గృహాల నిర్మాణం ఉచిత విద్యుత్, రెండు రూపాయల కిలో బియ్యం లాంటి పథకాలు మొట్టమొదటిగా దేశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఎన్టీఆర్ చేసినవే నని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు పార్టీ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, చండూరు మండల పార్టీ కన్వీనర్ ఎర్రజెళ్ళ లింగయ్య, నాయకులు ఎండీ.షరీఫ్, మోగుదాల పార్వతమ్మ, దోమల వెంకటయ్య, నెట్టు శ్రీకాంత్, గోసుకొండ వెంకటేష్, అవ్వరీ సుబ్బారావు, గంట అంజయ్య, తౌకల యాదయ్య, పగడాల లింగయ్య గంట సాయి, కావలి బిక్షం, పాషా, పుప్పాల యాదయ్య, సుంకరి ముత్తయ్య, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కేరళ రాష్ట్రంలోని శబరిమలలో తెలంగాణ అయ్యప్ప భక్తులకు వసతి గృహ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లని కేటాయించడం పట్ల అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కేంద్ర కమిటీ పక్షాన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకి, క్యాబినెట్ మంత్రులకు శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో రాష్ట్ర ప్రభుత్వానికి సెంట్రల్ కమిటీ అధ్యక్షులురాజు దేశ్పాండే, జనరల్ సెక్రెటరీ, కొండ దేవయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి,పెండోట సోము బజ్జూరి యాదయ్య, సెట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బండ వినూత్న, కలెక్టర్‌గా తగ్ర హనన్య, డిఈఓగా సురిగి మణిదీప్ ఎంపీడీఓగా సురిగి



సింధు, ఎంఈఓగా ఎ.సాయికుమార్, ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాత్రలని పోషించారు. ఈ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు గుమ్మి సులోచన రాంరెడ్డి రెండు వేల రూపాయల బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు దయాకర్, అనసూయ, సరిత, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

దామరచర్ల : మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. అత్యుత్తమ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లీమా మేరీ, ఉపాధ్యాయులు సత్యనారాయణ, వెంకట్, హనుమాన్, బీష్మా రెడ్డి, శ్రీను, జాన్ పీటర్, శేఖర్, దుర్గ, సునీతారెడ్డి, కృష్ణవేణి, పావని, లలిత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ : పట్టణంలోని మాధవనగర్ జేబీఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా వివిధ పాత్రలు పోషించారు. ప్రధానోపాధ్యాయులుగా నిహారిక, కలెక్టర్‌గా సిరి, ఎంపీగా ఇమామ్ అలీ, ఎమ్మెల్యేగా పీ. నందిని, విద్యాశాఖ మంత్రిగా ప్రసన్న, డీఈవోగా జీ.నందిని



వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి హోదాలో ప్రసన్న మధ్యాహ్న భోజన తీరుపై వంటలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.ధర్మానాయక్, ఉపాధ్యాయులు ప్రకాష్, నాగిరెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, గిరిబాబు, సంపత్ కుమార్, ప్రతిమ, రూప, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించి ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన150 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి తరగతి గదులలో తోటి విద్యార్థులకు పాటలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు



ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయులుగా ప్రణతి, కలెక్టర్‌గా ఎస్‌కే. సరీన్, డీఈవోగా పస్టెల్లారాని, డిప్యూటీ డీఈవోగా బీ.మానస, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, లొక్య నాయక్, దేవకుమార్ ,నల్ల నరసింహ, శ్రీపతిరావు ,నీరజ, సౌజన్య ,కలమ్మ, కవిత, జనార్దన్, ఎబినేజర్, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సరీలు పరిశీలించిన అదనపు కలెక్టర్ గుప్తా

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్త శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్ళపాడు, యాదగిరిపల్లి గ్రామ పంచాయతీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జ్యోతి లక్ష్మితో కలిసి వన నర్సరీలు పరిశీలించారు. తక్కెళ్లపహాడ్ నర్సరీ నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఆమె యాద్గార్పల్లి నర్సరీలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డికి ఓటేద్దాం'

నవతెలంగాణ-డిండి

మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, శాసనమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం డిండి మండలంలోని వివిధ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా ట్రెజరర్ నర్రా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మాణిక్‌రెడ్డి, విజయం విద్యా ఉపాధ్యాయ రంగానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఇలాంటి వ్యక్తులు శాసనమండలిలో ఉండాల్సిన అవసరాన్ని మనమందరం గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య, మండల అధ్యక్షులు గండమల్ల రామారావు, మండల ఉపాధ్యక్షులు ఎం. సుజాత, ప్రధాన కార్యదర్శి నారోజు పవన్‌చారి, కోశాధికారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల దశలోనే గట్టి పునాది వేసుకోవాలి

- పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పాఠశాల దశలోనే విద్యార్థులు భవిష్యత్తుపై గట్టి పునాది వేసుకోవాలని ఎంఈఓ బాలాజీ నాయక్ అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తు తరగతి గదిలోనే ఉంటుందని చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ణయించుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని కోరారు. తోటి విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ఎస్ఎంసి చైర్మెన్ నాగమణి, ఉపాధ్యాయులు మెహర్ ఉన్నిసా బేగం, గోపికృష్ణ, ముంతాజ్ బేగం, లాలోజి, శ్రీనివాస్, అనిత, జ్యోతి, సునీత, అశ్విని, శ్రీకాంత్, ప్రవీణ్, లతా, శారదాబాయి, విజయ, జనార్దన్ రెడ్డి, రేణుక, నస్రీన్, లక్ష్మి, విద్యార్థుల తల్లదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

నవతెలంగాణ-దేవరకొండ

మహిళలు స్వయం శక్తితో ఎదగాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆకాంక్షించారు. శుక్రవారం పట్టణంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందిన వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగం కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకులు అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, వెంకట్రావు ,బాషా నాయక్, రాజు, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

సైనిక్ స్కూల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అభినందించారు. శుక్రవారం జ్ఞాన సరస్వతి కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకొని నలుగురు విద్యార్థులు సైనిక్ స్కూల్లో ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మారుపాకుల సురేష్ గౌడ్, కౌన్సిలర్ మూడవది జయప్రకాష్ నారాయణ, మాజీ సర్పంచ్ రాములు, వెంకటయ్య గౌడ్, బొడ్డుపల్లి కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

నిత్యజీవితంలో బాగంగా ఫోన్ వినియోగం : శివ జ్యోతి

- నల్లగొండలో బిగ్ బాస్ ఫేమ్ శివ జ్యోతి, జబర్దస్త్ అదిరే అభి సందడి

నవతెలంగాణ-నల్లగొండ



నిత్యజీవితంతో భాగంగా ఫోన్ వినియోగం జరుగుతుందని బిగ్ బాస్ ఫేమ్ శివ జ్యోతి అన్నారు. జిల్లా కేంద్రంలో బిగ్ బాస్ ఫేమ్ శివ జ్యోతి శుక్రవారం సందడి చేశారు. హైదరాబాద్ రోడ్‌లోని ఇక్కడి బీట్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మల్టీ బ్రాండ్ మొబైల్ రిటైల్ చైన్ సెల్ బే నల్లగొండ రెండవ స్టోర్‌ను బిగ్ బాస్ ఫేమ్ శివ జ్యోతితో పాటు నటుడు, జబర్దస్త్ ఫేమ్ అదిరే అభిలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి శివ జ్యోతి మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగం అనేది నిత్యజీవితంలో బాగమైందన్నారు. అదిరే అభి మాట్లాడుతూ మైబైల్ ఫోన్ లగ్జరీ వస్తువు కాదని, ఇప్పుడు ఎసెన్షియల్ కమాడిటీగా మారిందని అభిప్రాయపడ్డారు. సెల్ బే సంస్థ ఎండీ సోమ నాగరాజు, సెల్ బే డైరెక్టర్ సుహాస్ నల్లచెరు మాట్లాడుతూ తెలంగాణలో 50కి పైగా స్టోర్‌లు కలిగిన తమ సంస్థ టైర్ 3, టైర్ 2 పట్టణాల్లో మరిన్ని సెల్ బె షోరూలను ప్రారంభించనున్నామని చెప్పారు. ఇక దక్షిణాదిలో సెల్ బె స్టోర్లను విస్తరించే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మీడియాకు తెలిపారు. లాంచింగ్ సందర్భంగా పలు ఆఫర్లు పెట్టారని తెలిపారు.

కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

ఫ్యామిలీకి భద్రత కల్పించాలి

మానవ హక్కుల కమిషన్‌కు చెరుకు సుహాస్ ఫిర్యాదు

నవతెలంగాణ-నల్లగొండ

తన తండ్రి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్‌ను, తనని చంపుతానని బెదిరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తన కుటుంబానికి భద్రత కల్పించాలని కోరుతూ శు క్రవారం మానవ హక్కుల కమిషన్‌కు చెరుకు సుధాకర్ కుమారుడు సుహాస్ ఫిర్యాదు చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనకు ఫోన్ చేసి తన తండ్రిని, తనను చంపుతానని, నా అభిమానులు 100 కారులలో తిరుగుతున్నారని, తన హాస్పిటల్ కూల్ చేస్తారని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కోమటిరెడ్డి పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోకుండా చిన్న కేసుగా నమోదు చేశారని కమిషన్‌కు తెలిపారు. మానవ హక్కుల కమిషన్ వెంటనే కోమటిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

12న విశ్వకర్మ మహిళా పురస్కారం

నవతెలంగాణ-చండూర్

ఈనెల 12 న నల్లగొండలో జరిగే విశ్వకర్మ మహిళా పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సాంస్కృతిక ప్రధాన కార్యదర్శి మద్దోజు సుధీర్ బాబు కోరారు. మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విశ్వకర్మ మహిళలకు నల్లగొండ విశ్వకర్మ భవన్‌లో ఆత్మీయసత్కారము జరుగుతుందని, అధిక సంఖ్యలో మహిళలు హజరై విజయవంతం చేయాలని కోరారు. చండూరు మండలం నుండి సామాజిక సేవ రంగంలో మద్దోజు రాగిణి, సాహిత్యము కళా రంగంలో రామగిరి శోభారాణి, వైద్యరంగంలో డాక్టర్ స్వాతి, విద్యారంగంలో కె.పద్మజ, అధ్యాపకురాలు చండూరు డిగ్రీ కాలేజ్ ఎంపికయ్యారు. వీరికి మద్దోజు సుధీర్ బాబు అభినందనలు తెలియజేశారు.

హోలీ వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని జయరాంతండ గ్రామపంచాయతీలో గిరిజనులు ప్రత్యేకంగా జరుపుకుంటున్న హోలీ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతీ మూడేంళ్లకోసారి చుట్టుపక్కల రెండు తండాల గిరిజనులు ఒక్కచోటే హోలీ వేడుకలు చేసుకోవడం సాంప్రదాయంగా వస్తోంది. ఈవేడుకల కోసం ప్రతీ ఇంటి నుంచి కొంత నగదును సమకూర్చుకొని తండలో భారీస్థాయిలో కాముడి దహనాన్ని నిర్వహించారు. కొన్నిమీటర్ల మేర ఎగిసిపడుతున్న మంటల చుట్టూ గిరిజనులు ప్రదక్షణలు చేశారు. అనంతరం బెల్లం, కుడకలు, గోధుమపిండితో చేసిన నైవేధ్యాన్ని ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్ రమావత్ దీప చీనాయక్, ఎంపీటీసీ శ్రీరాములు, గ్రామ ఉపసర్పంచ్ శ్రీను నాయక్, గ్రామ పెద్దలు చత్రియ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రొజెక్టర్ బహూకరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సాంకేతిక దృశ్య శ్రావణ విద్యను అందించుటకు ప్రొజెక్టర్ బహుకరించడం అభినందనీయమని మండల విద్యాధికారి బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊట్లపల్లి నందు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంజన్ రాజు 30 వేల విలువగల ప్రొజెక్టర్‌ను, రిటైర్డ్ ఉపాధ్యాయులు రత్నాకర్‌రెడ్డి కంప్యూటర్ ప్రింటర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసిన పాఠశాలను గుర్తుపెట్టుకుని విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడే ఉపకరణాలను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతి లక్ష్మి వెంకటరమణ, శ్రీనివాస్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంజన్ రాజు, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపైన అవగాహన పెంచుకోవాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీప్తి

నవతెలంగాణ-నల్లగొండ



మహిళలు చట్టాలపైన అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బీ.దీప్తి అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నల్లగొండ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా చట్టపరమైన హక్కులు సాధికారత అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. మహిళ ఇంటికే పరిమితం కాకుండా, అధైర్య పడకుండా చట్టాలపైన అవగాహన పెంచుకొని, కుటుంబ పరంగా, సంఘంలో నైతికంగా, ఆర్థిక పరంగా ఎదగాలన్నారు. ఆరోరాల కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.యాదగిరి, న్యాయవాదులు ఎన్ . భీమార్జున్‌రెడ్డి, కేవీ.రమణారావు మాట్లాడుతూ కుటుంబ చట్టాలు, గృహహింస, వరకట్న నిషేధం, పీఎన్ డీటీ చట్టం, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో మహిళా సంఘాలు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు, పారలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.